1st Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN


సంపుటి : 2 సంచిక : 278 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 26 సెప్టెంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 278 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 26 September 2025 PAGES : 8 PRICE : 3/-

## మెగా డీఎస్సీ సూపర్‌హిట్ చేసి చూపించాం

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 25)**

మెగా డీఎస్సీ సాధ్యమా అన్నారు.. మెగా డీఎస్సీని సూపర్ హిట్ చేసి చూపించామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వెలగపూడిలోని సచివాలయం సమీపంలో ఏర్పాటు చేసిన వేదికపై 15,941 మంది మెగా డీఎస్సీ విజేతలకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. 150 రోజుల్లోనే డీఎస్సీ పూర్తి చేసిన.. విద్యాశాఖ మంత్రి లోకేశ్‌ను అభినందించారు.



ఈ రాష్ట్రంలో పేదరికంలేని సమాజం రావాలి.. అది విద్య ద్వారానే సాధ్యమవుతుంది. అందులో టీచర్లదే కీలక పాత్ర. పిల్లల భవిష్యత్తు మారుస్తారనే టీచర్లను ఎక్కువగా గౌరవిస్తాను. నేను రాజకీయాల్లోకి రావడానికి ఎకనమిక్స్ ప్రొఫెసర్ డీఎల్ నారాయణ ప్రోత్సహించారు. యూనివర్సిటీ క్యాంపస్ నుంచే ఎమ్మెల్యేగా పోటీ చేశా. ఎమ్మెల్యేగా ఎన్నికైన రెండేళ్లకే మంత్రి అయ్యాను. మనల్ని -మిగతా 2లో

## రాజకీయ ముసుగులో నేరగాళ్లు రెచ్చిపోతున్నారు

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 25)**



ఆంధ్రప్రదేశ్‌లో నేరాలు 60 శాతం తగ్గాయని జాతీయ నివేదికలు స్పష్టం చేస్తున్నాయని హోం మంత్రి అనిత అన్నారు. గతంలో స్కూల్ పిల్లలకు గంజాయి పంపిణీ చేసే దుస్థితి ఉండేదని, సీఎం చంద్రబాబు కఠినంగా వ్యవహరించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చిందని తెలిపారు. శాసనసభలో ఆమె మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వ హయాంలో మద్యం ధరలకు భయపడి చాలా మంది గంజాయి వైపు మళ్లారని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈగల్ విభాగం ద్వారా గంజాయిని కట్టడి చేశామని, 40 వేలకు పైగా ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేశామని అన్నారు. కూటమి ప్రభుత్వంలో మహిళా భద్రతకు పెద్దపీట వేసినట్లు చెప్పారు.

" ప్రత్యేకంగా 'శక్తి' పేరుతో మొబైల్ యాప్ అందుబాటులోకి తెచ్చాం. వైకాపా హయాంలో శాంతిభద్రతలు లేవు. నాతో సహా అందరూ తప్పుడు కేసులతో ఇబ్బందిపడ్డారు. అమరావతిలోని ఫోరెన్సిక్ ప్రయోగశాల నిర్మాణం ఆపివేశారు. మేం వచ్చేసరికి 25 వేల ఫోరెన్సిక్ నివేదికలు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని 1600 తగ్గించాం. పోలీసులకు కావాల్సిన పరికరాలు, ఉపకరణాలు -మిగతా 2లో

## అసెంబ్లీలో బాలకృష్ణ వ్యాఖ్యలపై స్పందించిన చిరంజీవి



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 25)**


శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్, నందమూరి బాలకృష్ణ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో తన పేరు ప్రస్తావిస్తూ మాట్లాడటంపై అగ్ర కథానాయకుడు చిరంజీవి స్పందించారు. అప్పుడు జరిగిన పరిస్థితులను వివరిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు.

"బాలకృష్ణ అసెంబ్లీలో మాట్లాడిన మాటాలను నేను టీవీలో ప్రత్యక్ష ప్రసారంలో చూశా. ఏపీలో జగన్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కొందరు నిర్మాతలు నన్ను కలిశారు. టికెట్ ధరల పెంపుపై ప్రభుత్వంతో మాట్లాడాలని కోరారు. ఈ విషయమై అప్పటి సినిమాటోగ్రఫీ మంత్రి పేర్నినానితో ఫోన్ లో మాట్లాడా. ముఖ్యమంత్రి మీతో వన్ టు వన్ కలుస్తానని నాని చెప్పారు. భోజనానికి రావాలని సీఎం చెప్పారంటూ డేట్ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఆహ్వానం మేరకు నేను ఆయన నివాసానికి వెళ్లాను. భోజనం చేస్తున్న సమయంలోనే సినీ పరిశ్రమ ఇబ్బందుల్ని సీఎంకు వివరించా.

ఇండస్ట్రీకి మీకు మధ్య గ్యాప్ ఉందని అందరూ అనుకుంటున్నారని సీఎంకు చెప్పా. సమయం ఇస్తే అందరం కలిసి వస్తామని కోరా""కొన్ని రోజుల తర్వాత పేర్నినాని ఫోన్ చేసి 'కొవిడ్ వల్ల ఐదుగుర్ని మాత్రమే రమ్మన్నారు' అని చెప్పారు. బాలకృష్ణ కలిసేందుకు ప్రయత్నించినా అప్పుడు అందుబాటులోకి రాలేదు. ఒక విమానం ఏర్పాటు చేసి ఆర్.నారాయణమూర్తితో సహా కొంతమందిని వెళ్లి సీఎంను కలిశాం. సీఎంతో సినీ పరిశ్రమ ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని వివరించాను. సినీ పరిశ్రమకు ప్రభుత్వ సహకారం అందించాలని కోరాం. -మిగతా 2లో

# తప్పు చేయను.. తప్పు చేస్తే వదలను

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 25)**



గత ప్రభుత్వ హయాంలో అందరూ బాధితులేనని సీఎం చంద్రబాబు అన్నారు. గతంలో తనపై ఎప్పుడూ ఎవరూ కేసులు పెట్టలేదని, ఏ తప్పూ చేయను కాబట్టే కేసులు పెట్టేందుకు భయపడతారని తెలిపారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. తాను ఎప్పుడూ తప్పు చేయనని, న్యాయబద్ధంగా సరిగ్గా ఉంటానని చెప్పారు. ఎవరైనా తప్పులు చేస్తే మాత్రం వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తామన్నారు.

" గత ప్రభుత్వ హయాంలో నాపై 17 కేసులు పెట్టారు. నాపై ఎందుకు కేసులు పెట్టారని అడిగితే సమాధానం ఉండదు. కేసు వివరాలు వాట్సప్‌లో పంపిస్తామనడం అరాచకాలకు పరాకాష్ట. లోకేశ్, కొల్లు రవీంద్ర, బీసీ జనార్దన్‌రెడ్డి, ధూళిపాళ్లపై కేసులు పెట్టారు. జేసీ ప్రభాకర్‌రెడ్డిపై 66 కేసులు పెట్టారు. తెదేపా కార్యకర్తలపై 2500కుపైగా కేసులు పెట్టారు. పులివర్తి నానిపై 31, చింతమనేని ప్రభాకర్‌పై 40కి పైగా కేసులు పెట్టారు. ఎవరితోనూ పరుషంగా మాట్లాడని నిమ్మల రామానాయుడుపై 20 కేసులు,

## నా జీవితకాల గురువు సీఎం చంద్రబాబు

**మంత్రి నారా లోకేశ్**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 25)**

దేశానికి అధినేత అయినా గురువు వద్ద పాఠాలు నేర్చుకోవాల్సిందేనని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. వెలగపూడిలోని సచివాలయం సమీపంలో ఏర్పాటు చేసిన వేదికపై 15,941 మంది మెగా డీఎస్సీ విజేతలకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. సీఎం చంద్రబాబు, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడారు." నాకు జీవితకాల గురువు సీఎం చంద్రబాబు. పదో తరగతి వరకు నేను నామమాత్రంగా చదివేవాడిని. ఫండమెంటల్స్‌లో చురుగ్గా లేనని నారాయణ పాఠాలు చెప్పారు. అమెరికా వెళ్లినప్పుడు ప్రొ.రాజిరెడ్డి.. విద్యావ్యవస్థ గురించి చెప్పారు. వీళ్ల వల్లే ఇవాళ నేను మీ ముందు నిల్చున్నా. యువగళం పాదయాత్రలో నిరుద్యోగ యువతను కలిశా. అధికారంలోకి వచ్చాక మెగా డీఎస్సీపైనే తొలి సంతకం అని చెప్పా. సీబీఎన్ అంటే డీఎస్సీ.. డీఎస్సీ అంటే సీబీఎన్" -మిగతా 2లో

## ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 10 వేల సీట్ల పెంపు



**మౌలిక సదుపాయాలకు రూ.15వేల కోట్లు**
**నౌకాయాన రంగానికి రూ.69వేల కోట్ల ప్యాకేజీ**
**రైల్వే ఉద్యోగులకు 78 రోజుల బోనస్**
**ఒక్కొక్కరికి గరిష్ఠంగా అందేది రూ.17,951**
**కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు**
**క్యాబినెట్ నిర్ణయాలను వెల్లడిస్తున్న అశ్వినీ వైష్ణవ్**

**(షణ్ముఖ వెలుగు,ఢిలీ,సెప్టెంబర్ 25)**

దేశంలోని ప్రభుత్వ వైద్యకళాశాలల్లో 10 వేల సీట్లు పెంచాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించింది. దీనివల్ల వైద్యవిద్య సామర్థ్యం పెరిగి ఎక్కువ మంది స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులోకి వస్తారని, అన్ని ప్రభుత్వ వైద్యకళాశాలల్లో ఆ మేరకు కొత్త విభాగాలు ప్రవేశపెట్టడానికి వీలవుతుందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. తదనుగుణమైన మౌలిక వసతుల కల్పనకు రూ.15,034 కోట్లు ఖర్చు చేయనుంది. దేశీయంగా నౌకా నిర్మాణంలో ఊపు తెచ్చేందుకు రూ.69,725 కోట్ల భారీ ప్రోత్సాహకాలు ప్రకటించింది. ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన బుధవారం క్యాబినెట్ సమావేశమైంది. రూ.94,916 కోట్ల విలువైన -మిగతా 2లో

## సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ పదవీకాలం పొడిగింపు



**(షణ్ముఖ వెలుగు,ఢిలీ,సెప్టెంబర్ 25)**

భారత్ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ పదవీ కాలాన్ని కేంద్ర ప్రభుత్వం పొడిగించింది. వచ్చే ఏడాది మే 30 వరకు ఆయన సర్వీసును పొడిగిస్తున్నట్లు పేర్కొంది. సీడీఎస్ హోదాలో.. దేశ మిలిటరీ వ్యవహారాల కార్యదర్శిగానూ ఆయన విధులు నిర్వర్తిస్తున్నారు. సెప్టెంబర్ 30తో సీడీఎస్‌గా అనిల్ చౌహాన్ సర్వీసు ముగియనున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.ఉత్తరాఖండ్‌లో 1961 మే 18న జన్మించిన అనిల్ చౌహాన్.. మహారాష్ట్రలోని ఖడక్వాస్లాలో -మిగతా 2లో

## సీఎంను ఉద్దేశించి వైకాపా ఎమ్మెల్సీ వ్యాఖ్యలు.. మంత్రుల తీవ్ర అభ్యంతరం

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 25)**


సూపర్ సిక్స్‌పై స్వల్పకాలిక చర్చ సందర్భంగా ఏపీ శాసన మండలిలో తీవ్ర గందరగోళం నెలకొంది.



హామీలు అమలు చేయకుండానే సూపర్ హిట్ అంటూ కూటమి సర్కారు మోసగిస్తోందని వైకాపా సభ్యుడు రమేశ్ యాదవ్ ఆరోపించగా మంత్రులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. హామీల అమలును జీర్ణించుకోలేకే వైకాపా నేతలు కడుపుమంటతో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. సుదీర్ఘ కాలం సీఎంగా పనిచేసిన చంద్రబాబును కుప్పం ఎమ్మెల్యే అంటూ సంబోధించిన వైకాపా ఎమ్మెల్సీ రమేశ్ -మిగతా 2లో

## కాంగ్రెస్ హయాంలో అంతటా దోపిడే: ప్రధాని మోదీ

**(షణ్ముఖ వెలుగు,ఢిలీ,సెప్టెంబర్ 25)**



ఏ దేశమైనా వేగంగా అభివృద్ధి చెందాలంటే విద్యుత్ ఉత్పత్తిని పెంచడం అవసరమని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్తు ప్రాధాన్యాన్ని విస్మరించిందని ఆరోపించారు. రాజస్థాన్‌లోని బాన్స్‌వాడలో పునరుత్పాదక ఇంధనం, మౌలిక సదుపాయాల రంగాల్లో రూ.1.22 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన, -మిగతా 2లో

# తప్పు చేయను.. తప్పు చేస్తే వదలను

దేవినేని ఉమపై 27, ఆంజనేయులుపై 16, అయ్యన్నపై 14, బీటెక్ రవిపై 14, కూన రవికుమార్‌పై 15, కాల్వ శ్రీనివాసులపై 14 కేసులు పెట్టారు. రఘురామ కృష్ణరాజును జైలులో చిత్రహింసలకు గురి చేశారు. జేసీ ప్రభాకర్‌రెడ్డిని 45 సార్లు అరెస్టు చేశారు.రాజధాని మహిళా రైతుల ఇళ్ల బాత్రూమ్‌లపై డ్రోన్‌లు ఎగురవేశారు. న్యాయస్థానం-దేవస్థానం కార్యక్రమం చేపడితే ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. రాష్ట్రం నుంచి అనేకమంది పారిశ్రామికవేత్తలు పారిపోయారు. సింగపూర్ ప్రభుత్వంపై అనేక ఆరోపణలు చేశారు. భయపెట్టారు. అయినప్పటికీ.. రాజధాని మాస్టర్‌ప్లాన్ ఉచితంగా ఇవ్వడానికి సింగపూర్ ప్రతినిధులు అంగీకరించారు. నావి కక్ష రాజకీయాలు కావని గుర్తుపెట్టుకోవాలి. అలిపిరి వద్ద నా కారును మావోయిస్టులు పేల్చారు. నాతోపాటు కారులో ముగ్గురు ఎమ్మెల్యేలు ఉన్నారు. 23 క్లైమోర్ మైన్స్ పేల్చినా కూడా నేను బయటపడ్డాను. తుపాకీతో సమస్యలు పరిష్కరిస్తామనడం సరికాదని పోరాడాను. జనజీవన స్రవంతిలోకి రావాలని మావోయిస్టులకు పిలుపునిచ్చాను. పోరాడితే నాపై దాడి చేసే పరిస్థితి. కానీ, నేను భయపడలేదు. రాష్ట్ర భవిష్యత్ కోసం నా ప్రాణాలు పోయినా ఫర్వాలేదని కష్టపడ్డాను.

### చట్టాలకు మరింత పదును పెడతాం

రాయలసీమ రత్నాల సీమగా మారుతోంది. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే పార్టీలు ఉండాలి. కూటమి ప్రభుత్వం పద్ధతి ప్రకారం పని చేస్తోంది. అవసరమైతే చట్టాలకు మరింత పదును పెడతాం. నేర ప్రవృత్తి ఉండే వ్యక్తులను కట్టడి చేసే బాధ్యత తీసుకుందాం. 2027 నాటికి ప్రపంచంలో భారత్ నెంబర్ వన్‌గా ఉంటుంది. భారత్‌లో నంబర్ వన్ రాష్ట్రంగా ఏపీ ఉండాలి. ప్రపంచంలో తెలుగు జాతి నంబర్ వన్‌గా ఉండాలనేది ప్రభుత్వ సంకల్పం. రాయలసీమలో ఫ్యాక్షనిజం లేకుండా చేయడం తెదేపా విధానం. నేర ప్రవృత్తి ఉండే వ్యక్తులను కట్టడి చేసే బాధ్యత తీసుకుందాం." అని చంద్రబాబు అన్నారు.

# మెగా డీఎస్సీ సూపర్‌హిట్ చేసి చూపించాం

ప్రోత్సహించే వారుంటే ఆకాశమే హద్దుగా ఉంటుంది. పిల్లల్లో నైపుణ్యాలను ఉపాధ్యాయులే గుర్తించాలి. ప్రపంచ మార్పుల మేరకు ఏపీ యువత విద్య అభ్యసించాలి. పిల్లల మనోభావాల మేరకు చెబితే మంచి ఫలితాలు వస్తాయి" అని చంద్రబాబు అన్నారు. కార్యక్రమంలో విద్యాశాఖమంత్రి నారా లోకేశ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మెగా డీఎస్సీ విజేతలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాజకీయ ముసుగులో నేరగాళ్లు రెచ్చిపోతున్నారు

అందించకుండా నిర్లక్ష్యం వహించారు. కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా న్యాయవ్యవస్థను పటిష్ఠం చేశాం. నేరం జరిగిన వెంటనే ఘటనాస్థలికి వెళ్లడం ద్వారా ఆధారాలు సేకరించడం, శిక్షలు వేయడం సులువని సీఎం చెప్పారు. రాజకీయ ముసుగులో ఉన్న నేరగాళ్లు.. సోషల్ మీడియాలో రెచ్చిపోతున్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు రాకుండా క్రిమినల్ వ్యవస్థను తయారుచేసి మన పైకి వదిలారు.సోషల్ మీడియా ద్వారా సీఎం, డిప్యూటీ సీఎంపై విద్వేష ప్రచారం చేశారు. జగన్ అండతో చాలామంది కులం పేర్లు మార్చుకుని విద్వేష పోస్టులు పెడుతున్నారు. మనతో పాటు మన కుటుంబ సభ్యులను ఇష్టా రాజ్యంగా తిట్టిస్తున్నారు. పవన్ కల్యాణ్ కుమార్తెపైనా అసభ్యంగా మాట్లాడారు. ఇలాంటి వాటిని నియంత్రించేలా చట్టాల్లో మార్పులు తేవాలి. సోషల్ మీడియా నేరాలు, ఆర్థిక నేరాలు కూడా పెరిగిన నేపథ్యంలో మంత్రివర్గ ఉపసంఘం వేశాం. రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నాం" అని అనిత తెలిపారు.

# అసెంబ్లీలో బాలకృష్ణ వ్యాఖ్యలపై స్పందించిన చిరంజీవి

అప్పుడు అక్కడున్న వారందరూ సాక్ష్యమే. నేను చొరవ తీసుకోవడం వల్లే ప్రభుత్వం టికెట్ల ధరల పెంపునకు అంగీకరించింది. ప్రభుత్వ నిర్ణయం సినీ పరిశ్రమకు ఎంతో కొంత మేలు

## మొదటిపేజీ తరువాయి

చేసింది. 'వీరసింహా రెడ్డి', 'వాల్తేరు వీరయ్య' చిత్రాలకు టికెట్ ధరలు పెరిగాయి. నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లకు లాభం చేకూరింది. ముఖ్యమంత్రితోనైనా, సామాన్యుడితోనైనా సహజ సిద్ధమైన ధోరణిలో మాట్లాడుతా. పరస్పరం గౌరవం ఇచ్చిపుచ్చుకునే విధానంలోనే మాట్లాడతా" అని చిరంజీవి ఒక ప్రకటనలో తెలిపారు.

# నా జీవితకాల గురువు సీఎం చంద్రబాబు

### ఆంధ్ర మోడల్ ఎడ్యుకేషన్ ప్రపంచానికి చూపిద్దాం..

"ఉమ్మడి ఏపీలో 15 డీఎస్సీలు జరిగితే తెదేపా హయాంలోనే 14 డీఎస్సీలు నిర్వహించాం. తెలుగుదేశం హయాంలో 2లక్షల మంది టీచర్లను నియమించాం. సమష్టి కృషి వల్లే మెగా డీఎస్సీ మెగా హిట్ అయ్యింది. 150 రోజుల్లో 150 కేసులు వేసినా నియామకాలు పూర్తి చేశాం. విద్యా వ్యవస్థలో సంస్కరణలు తీసుకొచ్చే విధంగా చర్యలు చేపట్టాం. విద్యా వ్యవస్థను రాజకీయాలకు దూరంగా పెట్టాం. ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని సీఎం చెప్పారు. నవంబర్‌లో మరోసారి టెట్ నిర్వహిస్తున్నాం. వచ్చే ఏడాది మళ్లీ డీఎస్సీ నిర్వహిస్తాం. విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సి ఉంది. ఆంధ్ర మోడల్ ఎడ్యుకేషన్ ప్రపంచానికి చూపిద్దాం. ఫిన్లాండ్, సింగపూర్‌లో విద్యా వ్యవస్థపై అధ్యయనం చేయాల్సి ఉంది" అని లోకేశ్ అన్నారు. రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి మెగా డీఎస్సీ విజేతలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ పదవీకాలం పొడిగింపు

ఉన్న జాతీయ డిఫెన్స్ అకాడమీ, డేహ్రాదూన్‌లోని భారత మిలిటరీ అకాడమీల్లో విద్యనభ్యసించారు. 1981లో సైన్యంలోని 11 గోర్ఖా రైఫిల్స్‌లో చేరడంతో సర్వీసు ప్రారంభమైంది. దాదాపు తన 40 ఏళ్ల కెరీర్‌లో అనేక హోదాల్లో పనిచేశారు. ఈస్టర్న్ ఆర్మీ కమాండ్ చీఫ్‌గా 2021 మే నెలలో పదవీ విరమణ చేశారు.

'ఆఫ్టర్‌మాథ్ ఆఫ్ ఎ న్యూక్లియర్ అటాక్' పేరుతో చౌహాన్ రాసిన పుస్తకం 2010లో ప్రచురితమైంది. 11 గోర్ఖా రైఫిల్స్ రెజిమెంటల్ సెంటర్ చరిత్ర కూడా ఆయన రాశారు. జమ్మూకశ్మీర్, ఈశాన్య భారతదేశంలో తిరుగుబాటు కార్యకలాపాలను నిరోధించడంలో అనిల్ చౌహాన్‌కు విస్తృతమైన అనుభవం ఉంది. ఈస్టర్న్ కమాండ్‌లో దీర్ఘకాలంపాటు సేవలందించిన ఆయనకు చైనా వ్యవహారాల నిపుణుడిగా పేరుంది.

# సీఎంను ఉద్దేశించి వైకాపా ఎమ్మెల్సీ వ్యాఖ్యలు.. మంత్రుల తీవ్ర అభ్యంతరం

యాదవ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.వైకాపా సభ్యుడు సీఎంను కుప్పం ఎమ్మెల్యే అని మాట్లాడారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. రికార్డులను పరిశీలించి ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు. సీఎం ను అగౌరవపరిచినందుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం సభా నాయకుడు.. ఆ విషయాన్ని వైకాపా సభ్యుడు ఎలా మర్చిపోతారని మంత్రి నాదెండ్ల మనోహర్ నిలదీశారు.

### రమేశ్ యాదవ్ మాటలు అభ్యంతరకరం: మండలి ఛైర్మన్

సభలో పరిణామాలు సభా సంప్రదాయాలకు విరుద్ధంగా ఉన్నాయని మండలి ఛైర్మన్ మోషేనురాజు అన్నారు. జరిగిన పరిణామాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించినట్లు తెలిపారు. సభ్యుడు రమేశ్ యాదవ్ మాటలు అభ్యంతరకరంగా ఉన్నాయన్నారు. ఆయన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తామన్నారు. పెద్దల సభలో సభ్యులు హుందాగా వ్యవహరించాలని పేర్కొన్నారు. సూపర్ సిక్స్‌పై లఘు చర్చను రేపటికి వాయిదా వేశారు. రేపు వ్యవసాయంతో పాటు సూపర్ సిక్స్ అంశాలు చర్చించాలని నిర్ణయించారు.

# కాంగ్రెస్ హయాంలో అంతటా దోపిడే: ప్రధాని మోదీ

ప్రారంభోత్సవం నిర్వహించారు. కాలుష్యరహిత విద్యుత్ ప్రచారాన్ని భాజపా సర్కారు ప్రజాఉద్యమంగా ముందుకు తీసుకెళ్తోందన్నారు."2014కు ముందు దేశంలో 2.5 కోట్ల ఇళ్లకు కరెంటు సదుపాయం లేదు. స్వాతంత్ర్యం వచ్చిన 70 ఏళ్ల తర్వాత కూడా 18 వేల గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు లేని దుస్థితి. కరెంటు ప్రాముఖ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఏనాడూ పట్టించుకోలేదు. 21వ శతాబ్దంలో వేగంగా అభివృద్ధి చెందాలని లక్ష్యంగా పెట్టుకున్న ఏ దేశమైనా.. విద్యుత్ ఉత్పత్తిని పెంచాల్సిందే. 'క్లీన్ ఎనర్జీ' ఉత్పత్తిలో ముందంజలో ఉన్నవే విజయవంతమైన దేశాలుగా నిలుస్తాయి" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 'స్వదేశీ' సూత్రాన్ని పాటించాలని ప్రజలకు మరోసారి పిలుపునిచ్చారు.

### రూ.62వేల కోట్లతో 97 తేజస్ ఫైటర్‌జెట్లు.. తో రక్షణశాఖ ఒప్పందం

"కాంగ్రెస్ హయాంలో అంతటా దోపిడీ జరిగేది. పన్నులు, ద్రవ్యోల్బణం రెండూ ఆకాశాన్ని తాకేవి. మా ప్రభుత్వం వీటిని కట్టడి చేసింది. మరోవైపు.. రాజస్థాన్‌లో హస్తం పార్టీ హయాంలో మహిళలపై పెద్దఎత్తున అకృత్యాలు నమోదయ్యాయి. పేపర్ లీకేజీలు జరిగేవి. అవినీతి కారణంగా కేంద్ర పథకాలు సరిగ్గా అమలు కాని పరిస్థితి ఉండేది. భాజపా అధికారంలోకి వచ్చిన అనంతరం పరిస్థితుల్లో సానుకూల మార్పు వచ్చింది. శాంతిభద్రతలను బలోపేతం చేయడంతోపాటు అభివృద్ధి ప్రాజెక్టులను పరుగులు పెట్టిస్తున్నాం" అని మోదీ పేర్కొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 10 వేల సీట్ల పెంపు

అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకుంది. దసరా, దీపావళి పండగల సందర్భంగా రైల్వే ఉద్యోగులకు ఉత్పాదకతతో ముడిపడిన బోనస్ (పీఎల్‌బీ) కింద 78 రోజుల వేతనాన్ని ఇవ్వాలని నిర్ణయించింది. దేశంలోని అన్ని జాతీయ ప్రాధాన్య విద్యాసంస్థలు, యూనివర్సిటీల్లో పరిశోధన-అభివృద్ధి (ఆర్ అండ్ డీ)ని ప్రోత్సహించడానికి రూ.2,277 కోట్లు ఖర్చు చేయనున్నట్లు ప్రకటించింది. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బిహార్‌లో రూ.2,192 కోట్లతో రైల్వే జంటమార్గాలు, రూ.3,822 కోట్లతో నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మించాలని నిర్ణయించింది.

### ఒక్కో వైద్య విద్య సీటుకు రూ.1.50 కోట్ల ఖర్చు

వైద్యసేవల విస్తరణలో భాగంగా 2028-29 నాటికి దేశంలోని అన్ని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 5వేల పీజీ, 5,023 ఎంబీబీఎస్ సీట్లను పెంచుతారు. ఒక్కో సీటు మౌలిక వసతుల కల్పనకు ఇదివరకు రూ.1.20 కోట్లు ఖర్చు చేయగా, ఈసారి దాన్ని రూ.1.50 కోట్లకు పెంచుతున్నారు.

### నౌకా నిర్మాణ రంగానికి భారీ ప్రోత్సాహకం

దేశంలో నౌకానిర్మాణం, నౌకాయాన రంగాలను ప్రోత్సహించడానికి ప్రకటించిన ప్యాకేజీని నాలుగు భాగాలుగా విభజించి ప్రోత్సాహకాలు అందిస్తారు. తొలి భాగమైన 'నౌకా నిర్మాణ ఆర్థిక సహాయ పథకం' కోసం రూ.24,736 కోట్లు కేటాయించారు. ఇది 2036 మార్చి 31వరకు అమల్లో ఉంటుంది. దేశంలో తయారయ్యే రూ.100 కోట్ల లోపు విలువైన నౌకలకు 15%, అంతకు మించిన నౌకలకు 20%, గ్రీన్/హైబ్రిడ్ నౌకలకు 25% ఆర్థిక ప్రోత్సాహకం దీనికింద అందిస్తారు. వీటికి ఉపయోగించే పరికరాల్లో కనీసం 30 శాతాన్ని దేశీయంగానే సమీకరించాలన్న షరతు విధించారు. నౌకాయాన అభివృద్ధి నిధికి రూ.25వేల కోట్లు కేటాయించారు. దీనిద్వారా దీర్ఘకాల రుణాలు అందిస్తారు. దేశీయంగా ఏటా 45 లక్షల టన్నుల మేర నౌకా నిర్మాణ సామర్థ్యాన్ని విస్తరించేందుకు రూ.19,989 కోట్లతో ఒక పథకం అమలుచేయనున్నారు. దీనివల్ల ఏటా 30 లక్షల ఉద్యోగాలు లభిస్తాయని, నౌకాయాన రంగంలోకి రూ.4.5 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించవచ్చని ప్రభుత్వం పేర్కొంది.

### 10.91 లక్షల మంది రైల్వే ఉద్యోగులకు లబ్ధి

2024-25లో రికార్డుస్థాయి సరకు రవాణా చేసినందుకు 10,91,146 మంది రైల్వే ఉద్యోగులకు కలిపి రూ.1,865.68 కోట్లు బోనస్‌గా అందిస్తారు. పీఎల్‌బీ నెలవారీ లెక్కపై పరిమితి కారణంగా గరిష్ఠంగా ఒక్కొక్కరికి రూ.17,951 లభిస్తుంది. దేశవ్యాప్తంగా ఉన్న ఆర్ అండ్ డీ సంస్థలు, జాతీయ ప్రయోగశాలలు, జాతీయ ప్రాధాన్య విద్యాసంస్థలు, ఉత్కృష్ట సంస్థలు (ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్), యూనివర్సిటీల్లో సామర్థ్యాల పెంపు, మానవ వనరుల అభివృద్ధి కోసం 'శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధన మండలి' (సీఎస్ఐఆర్) ద్వారా రూ.2,277 కోట్లు ఖర్చు చేయాలని క్యాబినెట్ నిర్ణయించింది. దీనివల్ల యువత విస్తృతంగా పరిశోధనలు కొనసాగించడానికి వీలవుతుంది.

### ఎన్నికల వేళ.. బిహార్‌పై వరాల జల్లు

అసెంబ్లీ ఎన్నికల వేళ బిహార్‌పై కేంద్ర ప్రభుత్వం వరాల జల్లు కురిపించింది. ఆ రాష్ట్రంలో సుమారు రూ.6వేల కోట్ల విలువైన రైల్వే, రహదారి అభివృద్ధి ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. రూ.2,192 కోట్లతో జంట రైలుమార్గ పనులకు పచ్చజెండా చూపింది. రూ.3,822 కోట్లతో 78.9 కి.మీ. మేర నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి ప్రతిపాదనను ఆమోదించింది.

# ఔషదాలకు ప్రాణం పొసేది ఫార్మాసిస్టులు

## ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపాల్ స్వర్ణ రాజశేఖర్




(షణ్ముఖ వెలుగు, ఇంకొల్లు, సెప్టెంబర్ 25)

ఔషదాలకు ప్రాణం పోసేది ఫార్మాసిస్టులు అని ఫార్మసీ కాలేజీ ప్రిన్స్‌పాల్ స్వర్ణ రాజశేఖర్ అన్నారు. డీసీఆర్‌ఎం అంతర్జాతీయ ఔషద దినోత్సవం (ఫార్మసిస్ట్ డే)ను గురువారం ఘనంగా నిర్వహించారు. ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపాల్ స్వర్ణ రాజశేఖర్ అధ్యక్షోపాన్యాసంలో ఫార్మాసిస్టులు వృత్తిని దైవంగా పవిత్రంగా భావించి విధులు కర్తవ్యాన్ని నిర్వర్తించాలన్నారు. అమెరికాలో వివిధ వృత్తులలో పనిచేస్తున్న వారిలో అత్యంత విశ్వసనీయత ప్రమాణాలు పాటిస్తున్న నిపుణులు ఫార్మసిస్టులు రెండవ స్థానంలో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిట్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు ప్రసంగిస్తూ రోగికి వైద్యం చేసి ఔషదాల ద్వారా ప్రాణం పొసేది వైద్యులు అయితే ఆ ఓషదాలకు ప్రాణం పోసేది ఫార్మశిష్టులైన ఔషద నిపుణులన్నారు. అలాగే వైద్యులు (డాక్టర్లు)రోగాన్ని గుర్తిస్తే దానికి సరిపడ మందులు ఇచ్చి నయం చేసేది ఫార్మశిష్టులని. రోగులకు - వైద్యులకు తిరుగులేని వారధులు, అనుసంధాన కర్తలే ఫార్మశిష్టులన్నారు. ఔషద రంగంలో మందుల తయారీలో ఫార్మ శిష్టులు అత్యంత కీలకపాత్ర పోషిస్తారు. ప్రకృతి విపత్తుల(కరోనా) సమయంలో విలువ కట్టలేని సేవలు అందించడమే కాకుండా... ప్రపంచ దేశాలకు మందులు తయారుచేసి, సరఫరా చేసి ప్రజల ప్రాణాలు కాపాడటంలో ఫార్మసిస్టులు కీలకమైన పాత్ర పోషించారనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ప్రపంచంలో ఫార్మసి రంగంలో భారతదేశం ప్రధాన భూమిక పోషిస్తుంది. ప్రస్తుతం, మునుముందు ఫార్మసీ విద్యార్థులకు మంచి బంగారు ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. ఈ సందర్భంంగా విద్యార్థులకు తెలియజేసేది ఏమిటంటే మీరు నాణ్యమైన, సాంకేతికతను, నైపుణ్యాన్ని అందిపుచ్చుకొని, మన పూర్వీకులు ఋషులు అందించిన జ్ఞానంతో పాటు, నూతన ఆవిష్కరణలు చేసి, నాణ్యమైన ఔషధాలు కనుగొని, ప్రజలకు తక్కువ ధరలకు మందులు అందుబాటులోకి తీసుకొనివచ్చి ప్రపంచమంతా ఆరోగ్యకరమైన నాడు సర్వేజనా సుఖినోభవంతు అనే సూక్తి అమలులోకి వస్తుందన్నారు. డీసీఆర్‌ఎం ఫార్మసీ కాలేజీ సెక్రటరీ, కరెస్పాండంట్ కుమారి బెల్లంకొండ సాహితీ రాయల్ ప్రసంగిస్తూ ఈ సంవత్సరము డీసీఆర్‌ఎం కాలేజీ ఫార్మశిష్ట డే కి సెక్రటరీ, కరెస్పాండంట్ హెూదాలో నన్ను ఆహ్వానించడం గొప్ప అదృష్టంగా, గౌరవంగా భావిస్తున్నానన్నారు. మీరు ఈ రోజు నిర్వహించేది కేవలం ఇది ఒక సమావేశం మాత్రమే కాదు, జ్ఞానం ఆవిష్కరణ జరుపుకునే ఒక వేడుక. ఔషద శాస్త్రం (ఫార్మసీ కోర్స్) అంటే కేవలం మందులు తయారు చేయడం మాత్రమే కాదు, ఔషద శాస్త్రం జీవితాలను మెరుగుపరచడం, సురక్షితమైన ఆరోగ్య సంరక్షణతో పాటు లక్షల మంది ప్రజలకు ఆశ కలిగించడం. ఈ శాస్త్రం సేవతో కలిసే వృత్తి బాధ్యత మరియు కరుణతో కలిసే వృత్తి అన్నారు. ఔషధ శాస్త్ర విద్యార్థులకు




తమ ప్రతిభ, సృజనాత్మకత, ఔషధ శాస్త్ర శాస్త్రీయ ఆసక్తిని ప్రదర్శించడానికి ఇది ఒక వేదికన్నారు. ఫార్మసిస్ట్ డే శుభ సందర్భంగా అంకితభావంతో పనిచేసే అధ్యాపకులకు, ఉత్సాహభరితమైన విద్యార్థులకు, నన్ను అభిమానించే ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.డైరెక్టర్ కుమారి మద్దుల డింపుల్, అధ్యాపకులు శ్రీమతి అరుణ, అమీష, అంజలి, విద్యార్థులు తమ ప్రసంగంలో ప్రకృతి వైపరీత్యాల (కరోనా సమయంలో) సమయంలో ఫార్మసిస్టుల పాత్రను గురించి వివరించారు. క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఫార్మసీ విద్యార్థినీ,విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



# సీబీజీ ప్లాంట్‌ను సందర్శించిన కలెక్టర్ పి రాజాబాబు

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, సెప్టెంబర్ 25)**

పిసి పల్లి మండలం దివాకరపురం గ్రామం వద్ద నిర్మించనున్న సీబీజీ ప్లాంట్ ప్రదేశాన్ని గురువారం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణతో కలిసి సందర్శించి, ప్లాంట్ ప్రతినిధులతో సమావేశమై ప్లాంట్ నిర్మాణ (తరువాయి 4లో...)




# వైసిపి పార్టీ కార్యాలయంపై ఉన్న శ్రద్ధ మెడికల్ కాలేజీ పూర్తి చేయడానికి ఎందుకు పనికి రాలేదు

### నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇన్‌ఛార్జి కందుల రామిరెడ్డి

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, సెప్టెంబర్ 25)**

వైసీపీ పార్టీ కార్యాలయం పై ఉన్న శ్రద్ధ మెడికల్ కాలేజీ పూర్తి చేయడానికి ఎందుకు పని రాలేదని మార్కాపురం నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. 2021వ సంవత్సరం మే నెలలో అప్పటి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి 17 కాలేజీలతో పాటు మార్కాపురం కాలేజీ కూడా వర్చువల్‌గా శంకుస్థాపన చేశారని, కానీ ఈ 17 కాలేజీల్లో కేంద్ర ప్రభుత్వం 5 కాలేజీలకే అనుమతి ఇచ్చారన్నారు. తన మెహర్బానీ కోసం మిగతా 12 కాలేజీలకు అప్పటి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారని అన్నారు. 2021వ సంవత్సరం మే నెలలో శంకుస్థాపన చేసిన మెడికల్ కాలేజీ 2024 సంవత్సరం అధికారం కోల్పోయేటప్పటి వరకు ఈ మూడేళ్ల కాలం మెడికల్ కాలేజ్ ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. అప్పటి వైసిపి ప్రభుత్వం జిల్లాకు ఒక వైసిపి పార్టీ కార్యాలయాన్ని పూర్తి చేశారని ఆశ్రద్ధ మెడికల్ కాలేజీ పూర్తి చేయడానికి ఎందుకు పనికి రాలేదని ప్రశ్నించారు. అటు వైసిపి ప్రభుత్వం రాయవరంలో మెడికల్ కాలేజీ ఏర్పాట్లు చేసిన ప్రాంతం చుట్టూత ముందే భూములు కొనుగోలు చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి కోట్లు గడించారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైసిపి ఇన్చార్జ్ అన్నా రాంబాబు గతంలో జరిగిన కొన్ని మీడియా సమావేశాల్లో మెడికల్ కాలేజీ పనులు 80% పూర్తయ్యాయని అన్నారని, మీరు ప్రత్యక్షంగా చూసి కూడా ఆ విధంగా మాట్లాడ్డం భావ్యం కాదని అన్నారు. మార్కాపురం ప్రాంతానికి మెడికల్ కాలేజీ ఎంతో అవసరమని, (తరువాయి 4లో...)

# పరిశ్రమలను నిరంతరం పర్యవేక్షించాలి

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 25)**



పరిశ్రమలలో భద్రత, పర్యావరణ సంబంధ నిబంధనలను కచ్చితంగా పాటించేలా నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. గురువారం ప్రకాశం భవనంలోని తన చాంబర్లో జిల్లా పరిశ్రమల కేంద్రం, ఫ్యాక్టరీలు, కార్మిక, ఏపీఐఐసీ, కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో ఆయన ప్రత్యేకంగా సమీక్షించారు. జిల్లాలోని వివిధ తరహా పరిశ్రమలు, వాటికి ప్రభుత్వం నుంచి అందుతున్న రాయితీలు, అనుమతులు మంజూరు చేస్తున్న విధానం, భద్రతా ప్రమాణాలు, కేంద్ర, రాష్ట్ర పథకాలను అమలు చేస్తున్న తీరుపై ఆయన ఆరా తీశారు. సంబంధిత వివరాలను ఆయా శాఖల ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టరుకు వివరించారు. దీనిపై ఆయన స్పందిస్తూ... కార్మికులకు భద్రతాపరంగా విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలని, ఈ దిశగా ప్రత్యేక డ్రైవ్ నినిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా కాలుష్య నియంత్రణ మండలి, ఫ్యాక్టరీస్ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ చెప్పారు. ఈ దిశగా ఉన్న మానవ వనరులను సమర్థంగా వినియోగించుకోవాలని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా ఉపయోగించుకోవాలని సూచించారు. పరిశ్రమలలో ఎలాంటి ప్రమాదాలు జరగరాదన్నదే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని కలెక్టర్ దిశ నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ బి.శ్రీనివాసరావు, కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రాఘవరెడ్డి, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ గాయత్రి దేవీ, ఏపీఐఐసి జోనల్ మేనేజర్ మదన్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ బి ఈశ్వర్ చంద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# జల వనరులను సంరక్షించుకోవాల్సిన అవసరం ఉంది

### వీక్షణ సమావేశంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టెంబర్ 25)**

జల వనరులను సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని గ్రామీణ అభివృద్ధి కేంద్ర మంత్రిత్వ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. ఉపాధి హామీ పథకం అమలుపై కేంద్ర మంత్రి ఢిల్లీ నుంచి అన్ని రాష్ట్రాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం గురువారం నిర్వహించారు. వీక్షణ సమావేశానికి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ హాజరయ్యారు. జల వనరులను అన్ని ప్రాంతాలలో పరిరక్షించుకోవడానికి జల సంచి జాన్ భాగే దారి కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపడుతుందని మంత్రి అన్నారు. ఉపాధి హామీ పథకం అనుసంధానంగా జల శక్తి అభియాన్ అమలు జరుగు తోంద న్నారు. అమృత్ సరోవర్ లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు. జల సురక్ష, జల శక్తి మంత్రాలయ పేరుతో చేపడుతున్న కార్యక్రమాలన్ని ప్రజా ప్రయోజనం కొరకేనన్నారు. (తరువాయి 4లో...)

# జిల్లాలో సూపర్ సిక్స్ పథకాలు సమర్థవంతంగా అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ వి వినోద్‌కుమార్

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టెంబర్ 25)**

జిల్లాలో సూపర్ సిక్స్ పథకాలు సమర్థ వంతంగా ఆమలు చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో సూపర్ సిక్స్ ప్రభుత్వ పథకాల అమలుపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాల ను పారదర్శకంగా ప్రజలకు చెరువు చేయడానికి అధికారులు కృషి చేయాలని అన్నారు. జిల్లాలో అన్నదాత సుఖీభవ, ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకాలను అర్హులందరికీ అందజేయాలని ఆయన చెప్పారు. అన్నదాత సుఖీభవ పథకం క్రింద రైతులకు ప్రయోజనం కల్పించే విధంగా రెవెన్యూ అధికారులు వెబ్ ల్యాండ్ కరెక్షన్స్





చేయాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమం క్రింద అర్హులకు లబ్ధి చేకూర్చే విధంగా వ్యవసాయ శాఖ అధికారులుచర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో స్త్రీ శక్తి పథకం క్రింద మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించాలని ఆర్టీసీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. (తరువాయి 4లో...)

# వైసిపి పార్టీ కార్యాలయంపై ఉన్న శ్రద్ధ మెడికల్ కాలేజీ పూర్తి చేయడానికి ఎందుకు పనికి రాలేదు

ఈ ప్రాంత ప్రజలు వైద్యం కోసం సుదీర్ఘ ప్రాంతాలైన గుంటూరు విజయవాడ, హైదరాబాద్‌కు వెళ్లాల్సి వస్తుందని, గతంలో ఎమ్మెల్యేగా ఉన్న తమరు ప్రభుత్వం పై ఒత్తిడి పెట్టి మెడికల్ కాలేజీని ఎందుకు పూర్తి చేయలేకపోయారో సమాధానం చెప్పాలని అన్నారు. ఇక తమరు ఇసుక మాఫియా అంటున్నారని 2014 -19వ సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో టన్ను ఇసుక రూ.950లకే అందించారని, 2019- 2024 సంవత్సరాల మధ్య రాష్ట్రంలో వైసిపి పాలన సాగిందని, ఇక్కడ మార్కాపురంలోని మార్కెట్ యార్డులో రాసులుగా పోసి ఇసుక టన్ను ముక్కు పిండి రూ.1650 వసూలు చేసిన సంగతి మరిచారా అని ప్రశ్నించారు. ఇక ఇప్పుడు ఇసుక దాదాపు 250 కిలోమీటర్ల దూరం నుంచి తీసుకురావాల్సి వస్తుందని, రాను పోను ట్రాన్ పోర్ట్ చార్జీలు భారీగా పెరిగాయని, అయినా సరే డీజిల్ రేట్లు అప్పటితో పోల్చుకుంటే పెరిగిన కూడా ఇప్పుడు టన్ను ఇసుక ధర రూ.1150లకే అందిస్తున్నామన్నారు. ఇక తమరు మద్యం మాఫియా అంటున్నారని 2019 -24 మధ్య రాష్ట్రంలో నకిలీ మద్యం ప్రభుత్వ మద్యం తాగి వేల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారని, మార్కాపురం ప్రాంతంలో కూడా వందల సంఖ్యలో బాధితులు ఉన్నారని ఇక ఈ మద్యం స్కామ్‌లో ఈడీ విచారణలో మీ నేతల పేర్లు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని దానికి తమరు సమాధానం చెప్పగలరా అని ప్రశ్నించారు. మొన్న మీ మీడియా సమావేసంలో మీతో కూర్చున్న వ్యక్తులే అనేక భూకబ్జాలు చేసి ఉన్నారని, దానికి మీరు సమాధానం చెప్పగలరా అని సూటిగా ప్రశ్నించారు. 2014-19 మధ్య తెలుగుదేశం పరిపాలనలో రూ.1450 కోట్ల రూపాయలు వెలుగొండ ప్రాజెక్టుకు ఖర్చు పెట్టామని కానీ 2019- 24 మధ్యకాలంలో వైసిపి పాలనలో కేవలం రూ.950 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేశారని దీన్నిబట్టి ఎవరికి వెలుగొండ ప్రాజెక్టుపై చిత్తశుద్ధి ఉందో తెలుసుకోవాలని అన్నారు. ప్రాజెక్టు పూర్తయిందని గత ముఖ్యమంత్రి గారు పైలాన్ వేసి ప్రజలను నిలువున దగా చేశారని నిర్వాసితులకు ఆర్ఆర్ ప్యాకేజీ ఇవ్వకుండా వారిని బంధించి పూర్తికాని వెలుగొండ ప్రాజెక్టును పూర్తయిందని సంబరాలు చేశారని, కానీ అప్పటి ఎమ్మెల్యేగా ఉన్న మీరు దీనిపై గత ముఖ్యమంత్రిని ఎందుకు ప్రశ్నించలేదని అన్నారు. మీడియా సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం





(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, సెప్టెంబర్ 25)

పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉండి పరిశుభ్రంగా ఉంచాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరు ఉమాదేవి అన్నారు. గురువారం మండలంలోని ఉప్పలపాడు, నూజెండ్ల, జడ్డవారిపాలెం, చెరుకుంపాలెం గ్రామాలలో స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో ఎంపీడీవోఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో సర్పంచులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఒక గంట పాటు శ్రమదానం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య కార్మికులను పూలదండలు దృశ్యాలువతో సన్మానించడం జరిగిందని తెలియజేశారు. అనంతరం గ్రామాలలో చెట్లునాడడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ, నూజెండ్ల సొసైటీ చైర్మన్ బచ్చు అంజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు రవీంద్రబాబు, రామకృష్ణ, నాగూర్ లాలు, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, సూరిబాబు, బ్రహ్మయ్య, పోకూరి రామయ్య, రోడ్డా వీరాంజనేయరెడ్డి, భాస్కర్‌రెడ్డి, సతీష్, సచివాలయ సిబ్బంది, ఎన్‌ఆర్‌జీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మానవ హక్కుల సంఘంలో పదవులు పొందిన కొలిశెట్టి పవన్, యల్లనూరు నాగార్జున



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టెంబర్ 25)

కడప జిల్లా బద్వేల్ పట్టణంలో ఉన్నటువంటి కొలిశెట్టి పవన్ కుమార్, యల్లనూరు నాగార్జున వారికి హ్యూమన్ రైట్స్ కౌన్సెల్ ఆఫ్ ఇండియా నేషనల్ ప్రెసిడెంట్ షేక్ హాజీ గురువారం బద్వేల్ కు సంబంధించిన కొలిశెట్టి పవన్ కుమార్, యల్లనూరు నాగార్జున పదవులను ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్‌గా కొలిశెట్టి పవన్ కుమార్, కడప ప్రెసిడెంట్ గా యల్లనూరు నాగార్జున ప్రకటించడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ నేషనల్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా షేక్ హాజీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పార్క్ సందర్శనకు వచ్చిన చూపరులను ఆకర్షిస్తున్న రావి చెట్టు

### కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 25)

ఒంగోలు నగరంలోని ముంగమూరు రోడ్ మధ్య లో గల రావి చెట్టుని ట్రాఫిక్ క్రమబద్దీకరణ, ప్రజల సౌకర్యార్థం 30.08.2025న తొలగించి పక్కన గల గాంధీపార్కులో నాటిన చెట్టు ఇప్పుడు జీవం పోసుకుని పార్క్ సందర్శనకు వచ్చిన చూపరులను ఆకర్షిస్తోంది . ఈ సందర్భంగా గురువారం సందర్శించిన కమిషన్ కోడూరు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రావి చెట్టు జీవం పోసుకొనుటకు కృషి చేసిన నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులని నగరపాలక సంస్థ కమీషనర్ అభినందించారు.

## సీబీజీ ప్లాంట్‌ను సందర్శించిన కలెక్టర్ పి రాజాబాబు

పురోగతిపై వివరాలను అడిగితెలుసుకున్నారు. ప్లాంట్ నిర్మాణ పురోగతి, ప్లాంట్ కు కేటాయించిన భూముల వివరాలను ప్లాంట్ స్టేట్ హెడ్ టి బాబు, జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఇప్పటి వరకు ప్లాంటుకు కేటాయించిన భూములలో సాగుకు ఎంత భూమి ఉపయోగపడుతుంది, ఎంత భూమి ఉపయోగ పడదో సమగ్రంగా నివేదిక ఇవ్వాలని ప్లాంట్ ప్రతినిధులకు సూచించారు. ప్లాంట్ 30 కిలో మీటర్ల రేడియస్ లో ఎంత ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నదో నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్, అధికారులకు సూచించారు. ప్లాంట్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్, ప్లాంట్ ప్రతినిధులకు సూచించారు. కలెక్టర్ వెంట కనిగిరి ఆర్డిఓ కేశవర్ధన్‌రెడ్డి, ప్లాంట్ సివిల్ హెడ్ వెంకట్రావు, మండల అధికారులు పాల్గొన్నారు.



## జిల్లాలో సూపర్ సిక్స్ పథకాలు సమర్థవంతంగా అమలు చేయాలి

ఆర్టీసీ డిపోలలో ప్రయాణికు లకు ఇబ్బంది కలుగకుండా మరుగుదొడ్ల నిర్మించాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. తల్లికి వందనం కార్యక్రమం క్రింద అర్హులైన విద్యార్థులకు ఆర్థిక సాయం అందించ డానికి తీసుకోవాలని విద్యాశాఖ అధికారుల కు కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణులు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు చెప్పారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం రుచిగా రుచిగా ఉండే విధంగా చూడాలని ఆయన చెప్పారు. జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, షెడ్యూల్ తెగల సంక్షేమ శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ వసతి గృహాల మరమ్మత్తు లువెంటనే పూర్తి చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో పెన్షన్ల పంపిణీ ప్రతినెల నూరు శాతం చేయాలని ఆయన అధికారులకు చెప్పారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ లవన్న, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, జిల్లా వెనుకబడిన తరగతు ల సంక్షేమ శాఖ అధికారి శివలీల, జిల్లా ప్రజా రవాణా అధికారి సామ్రాజ్యం, తదితరులు పాల్గొన్నారు.

## జల వనరులను సంరక్షించుకోవాల్సిన అవసరం ఉంది




ప్రజల కొరకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను గ్రామీణ ప్రాంతాల్లో అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ పీడీ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## నాలుగవ రోజు పార్వతి దేవి అలంకారంలో వాసవి మాత దర్శనం

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టెంబర్ 25)

బద్వేల్ పట్టణంలో స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించినట్లు బద్వేల్ ఆర్యవైశ్య వర్ధక సంఘం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు తెలిపారు. 22వ తేదీ నుంచి మూడవ తేదీ వరకు దసరా ఉత్సవాలు జరుగునట్లు వారు తెలిపారు. భక్తులందరూ స్వామివారిని దర్శించుకుని అమ్మవారి కృప పాత్రలు కావాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు గౌరవాధ్యక్షులు కనమర్లకోటి రామచంద్ర ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ మాలపాటి వెంకటేశ్వరరావు, సెక్రెటరీ ఉరిమి శ్రీనివాసులు, జాయింట్ సెక్రెటరీ, సునీల్ కుమార్, సగళా గోవిందస్వామి, ఉపాధ్యక్షులు జూటూరు నాగరాజు, యాదాల కృష్ణమూర్తి, చలపాటి రవికుమార్, చాట గుండు సత్యనారాయణ ప్రసాద్, దరిశా సుబ్బరాజా, జాయింట్ సెక్రెటరీ చిన్ని నరసింహ ప్రసాద్, చిందుకూరి సుబ్బరాయుడు, బెస్తవేముల సునీల్ కుమార్, సకల రాధాకృష్ణమూర్తి, గుబ్బ వెంకటేశ్వర్లు, కొప్పరపు శ్రీనివాసులు, కులపర్తి వెంకట సుబ్బారావు, తుమ్మలపెంట వెంకటసుబ్బయ్య ఆర్యవైశ్య వర్తక సంఘం కమిటీ సభ్యులు తెలిపారు. తెల్లవారుజాము నుంచి వాసవి మాత అమ్మవారికి వ్రతాలు, హోమాలు, వివిధ రకాల విశేష పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పలువురు భక్తిశ్రద్ధలతో వాసవి మాత అమ్మవారిని తెల్లవారుజాము నుండి దర్శించుకుని తమ భక్తిని చాటుకున్నారు.

గురువారం అమ్మవారు పార్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈరోజు ఉభయకర్తలుగా శ్రీ పేరూరి వెంకట సుబ్బారావు శ్రేష్టి, సతీమణి సరస్వతమ్మ వీరి కుమారులు పివియన్ రాంగుప్తా వీరీ సతీమణి రూపా దేవి కుమారుడు భువన్ చంద్ర గుప్తా, కుమార్తె లక్ష్మీ మాదిలిక, పేరూరు సత్యనారాయణ శ్రేష్టి, కుమారుడు పేరూరు వినయ్ కుమార్ సతీమణి నాగజ్యోతి, కుమారుడు వెంకట సాయి చార్విక్ పాల్గొన్నారు. భక్తులందరూ దేవుణ్ణి దర్శించుకొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి స్వామి వారి కృప పాత్రలు కావాలని పేర్కొన్నారు.

## ఈశ్వరి దేవాలయంలో నాలుగవ రోజు శ్రీ కాత్యాయని దేవి అలంకారంలో దర్శనీయం



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టెంబర్ 25)

కడప జిల్లా బద్వేలు పట్టణం మున్సిపాలిటీ పరిధిలోని మైదుకూరు రోడ్డు నందు గల జగన్మాత శ్రీ ఈశ్వరీ దేవి ఆశ్రమం నందు ఈరోజు జగన్మాత శ్రీ ఈశ్వరీ దేవి అమ్మవారు. శ్రీ కాత్యాయని దేవి అలంకారములో భక్తులకు దర్శనమిచ్చింది. ఉదయం నుండే గణపతి పూజ, పంచామృతాభిషేకం, కుంకుమార్చన, నవగ్రహ శాంతి హోమం, అలాగే శ్రీ కాత్యాయనీ దేవి హోమ కైంకర్యములు జరిగినవి. ఈ కార్యక్రమాలన్నియు ఆశ్రమ పీఠాధిపతులు సుబ్బరాయుడు స్వాముల వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు ఉదయం నుండే అధిక సంఖ్యలో పాల్గొనడమే గాక అమ్మవారి హోమం నందు భక్తి భావంతో పాల్గొన్నారు. అనంతరం భక్తులందరికీ ఆశ్రమ కమిటీ సభ్యులు కమ్మర వెంకటరాజేష్, గోవిందీన్నే చిన్న బ్రహ్మయ్య చారి, సివి నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు, మహిళా మండలి సభ్యులు తీర్థ ప్రసాదములు అందించారు. గురువారం ప్రత్యేక ఉభయ దాతలుగా బెస్తమల్ల సునీల్ కుమార్, నాగధరణ దంపతులు, కుమార్తె నివేదిత, కుమారుడు దత్త జీవన్, అలాగే కర్ణాటకం భాస్కర్‌రెడ్డి రమాదేవి దంపతులు, కుమార్తె తేజరెడ్డి, కుమారుడు నిఖిల్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక ఉభయదాతలకు భక్త బృందానికి మధ్యాహ్నం అన్న ప్రసాదాన్ని నిర్వహించారు.

# యూటీఎఫ్ రణభేరికి తరలివెళ్లిన ఉపాధ్యాయ సంఘం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 25)

యుటిఎఫ్ ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ మండలాల నుండి సుమారు 550 మంది యుటిఎఫ్ కార్యకర్తలు గుంటూరులో జరుగుతున్న యుటిఎఫ్ రణభేరి మహాసభకు తరలి వెళ్లారు. యుటిఎఫ్ రాష్ట్ర సంఘం ఈ నెల 15 నుండి 19వ తేదీ వరకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను కలిపి ఐదు దళాలను ఉత్తరాంధ్ర, ఉభయగోదావరి,కృష్ణ గుంటూరు, పశ్చిమ రాయలసీమ, తూర్పు రాయలసీమ ప్రాంతం నుండి రణభేరి బైకు జాతాను 15 నుండి 19వ తేదీ వరకు జరిగింది. బైకు జాతాలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల మీద, ఆర్థిక అంశాల మీద చైతన్యం చేసారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘం నాయకులతో కనీసం చర్చలు కూడా పిలవలేదు అందువలన ఈరోజు గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో రణభేరి మహాసభను రాష్ట్ర సంఘం నిర్వహిస్తుంది రాష్ట్ర నలుమూలల నుండి సుమారు పదివేల పైచిలుకు ఉపాధ్యాయులు పాల్గొంటున్నారు . అందులో భాగంగా ప్రకాశం జిల్లా నుండి 550 మంది ఈరోజు భారీగా తరలి వెళ్ళినారు 12 పిఆర్సి కమిషన్ వేయాలని,అయ్యారు, 30% ప్రకటించాలని, 11వ పిఆర్సి బకాయిలను చెల్లించాలని, నాలుగు డి ఏ బకాయిలు,సరెండర్ లీవ్ బకాయిలు, సిపిఎస్ 90 శాతం డి ఏ బకాయిలు, ఉపాధ్యాయులు దాచుకున్న జడ్పిపిఎఫ్ అమౌంటు, డెత్ క్లోజర్, లోన్స్, ఏపీ జి ఎల్ ఐ డెత్ క్లోజప్స్,మెచ్యూరిటీ క్లోజర్,లోన్స్ అమౌంట్ మొదలగు సుమారు 30 వేల కోట్ల రూపాయలు ఉద్యోగుల,ఉపాధ్యాయులకు బకాయిలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఒక రూట్ మ్యాప్ ప్రకటించాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఎంటీఎస్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని,మరణించిన ఉద్యోగ ఉపాధ్యాయుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలని, హెల్త్ కార్డు ఉద్యోగుల ఉపాధ్యాయుల హెల్త్ కార్డు ఇన్సూరెన్స్ ఐదు లక్షల వరకు పెంచాలని,20 25 డిఎస్సి అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఇచ్చినప్పటికీ ప్రకాశం జిల్లాలో సుమారు 600 పైచిలుకు ఎస్జిటి ఉపాధ్యాయ ఖాళీలను వెంటనే డీఎస్సీ వేసి నియమించాలని రిలీవర్ లేక ఆగి ఉన్న ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని బోధనకు ఆటంకం లేకుండా అర్హత గల విద్య ఇన్స్ట్రక్షన్స్ లో నియమించాలని మొదలగు డిమాండ్లతో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ భారీ నిరసన బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని అన్నారు ఉపాధ్యాయుల మీద బోధనేతర పనులు అధికమయ్యాయి పేద పిల్లలకు చదువు చెప్పనీయకుండా ఆన్లైన్ వర్కులు, లీడర్షిప్ ట్రైనింగులు,ట్రైనింగులు,ఎఫ్ఎల్ఎన్ ట్రైనింగ్,మెగాపిటిఎం, యోగా ఆంధ్ర, ప్లాంటేషన్ రిపోర్టు సెల్ఫ్ అసెస్మెంట్ స్వీయ మూల్యాంకనం తీసుకొచ్చి ఇవి గాక ఆన్లైన్ చిక్కి రిపోర్టులు రైస్ రిపోర్టులు ఎఫ్ఏ వన్ మార్కుల, రిపోర్టులు రికార్డులు నిర్వహణ,కర్మయోగి ఈ విధంగా రకరకాల కార్యక్రమాలతో ఉపాధ్యాయులకు బోధన చేయనీయకుండా ఈ ప్రభుత్వం అడ్డుపడుతుందని దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం నాయకులతో చర్చలకు పిలిచి సమస్యలను సానుకూలంగా బవిష్కరించాలని లేనిపక్షంలో రాష్ట్రంలోని ఏపీ ఎన్జీవో , ఫ్యాప్టో అనేక సంఘాలతో పెద్ద ఎత్తున మరో బీఆర్టీఎస్ నిర్మిస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈపీఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కౌమ్ముజి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ అబ్దుల్ హై, డి వీరాంజనేయులు, జిల్లా సహాధ్యక్షులు జి ఉమామహేశ్వరి, జిల్లా కోశాధికారి ఎం చిన్నస్వామి, జిల్లా కార్యదర్శి సిహెచ్ ప్రభాకర్‌రెడ్డి, ఎం సంధ్యారాణి, పి ఉషారాణి, రమణమూర్తి, ఎం రాము, ఉమామహేశ్వరరావు, ప్రభాకర్‌రెడ్డి, జయరాజు, తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న మంచూరు సూర్యనారాయణరెడ్డి

## ఘన స్వాగతం పలికి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కమిటీ సభ్యులు

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టెంబర్ 25)

దసరా శరన్నవరాత్ర మహోత్సవం సందర్భంగా గురువారం ఉదయం డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచురు సూర్యనారాయణరెడ్డి, కాంట్రాక్టర్ అరవ శ్రీనివాసులురెడ్డి, శ్రీకాంత్‌రెడ్డితో పాటు పలువురు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, గౌరవ అధ్యక్షులు కనుమరుల పూటి ప్రసాద్, సెక్రెటరీ ఉరిమి శ్రీనివాసులు, ట్రెజరర్ భూపాలం నాగరాజాతో పాటు పలువురు కమిటీ సభ్యులు వారికి సాధర్వంగా ఆహ్వానం పలికి వాసవి మాత సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శాలువతో సత్కరించి అమ్మవారి ప్రసాదాలను అందజేశారు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్తక సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ చెంచురెడ్డితో పాటు యువజన సంఘం అధ్యక్షులు భూపాలం రాఘవేంద్రరావు, సెక్రెటరీ ఉరిమి బ్రహ్మేంద్ర, యువజన సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం సూర్యనారాయణరెడ్డి కడప జిల్లా ప్రాంత ఆర్యవైశ్యులు, ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.







# ఘనంగా బెల్లంకొండ ఫార్మసీ కాలేజీలో ఫార్మసిస్ట్ డే



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 25)

మండలంలోని కంభాలపాడు బెల్లంకొండ ఫార్మసీ కాలేజీలో గురువారం ఫార్మసిస్ట్ డే వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పొదిలి అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ శరత్‌చంద్ర విచ్చేశారు. కార్యక్రమం బిట్స్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ నారప శెట్టి నాయుడు ఆధ్వర్యంలో, బిట్స్ కాలేజీ ఇన్‌చార్జ్ మద్దుల శ్రీనివాసులు పర్యవేక్షణలో నిర్వహించబడింది. ముఖ్య అతిథి డాక్టర్ శరత్ చంద్ర మాట్లాడుతూ ఫార్మసిస్ట్‌లు కేవలం మందులు ఇచ్చే వారు మాత్రమే కాదని, వారు సమాజ ఆరోగ్య రక్షకులని అన్నారు. "ఒక డాక్టర్ చికిత్స చేస్తే, ఆ చికిత్సను ప్రజలకు చేరవేసేది ఫార్మసిస్ట్. అందువల్ల ఫార్మసిస్ట్ సమాజంలో ఒక సైలెంట్ హీరో" అని వ్యాఖ్యానించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ నారపశెట్టి నాయుడు మాట్లాడుతూ బెల్లంకొండ ఫార్మసీ కాలేజీ నుండి అనేక ప్రతిభావంతులైన విద్యార్థులు బయటకు వెళ్లి పేరు తెచ్చుకుంటున్నారు. మీరు కూడా కష్టపడి చదివి, ప్రజల ఆరోగ్య భద్రతలో ఒక ముఖ్యమైన పాత్ర పోషించాలి" అని అన్నారు. బిట్స్ కాలేజీ ఇన్‌చార్జ్ మద్దుల శ్రీనివాసులు మాట్లాడుతూ "ఫార్మసిస్ట్ అంటే కేవలం ఒక వృత్తి కాదు, అది ఒక సేవ. మీరందరూ ఫార్మసిస్ట్‌గా మారబోతున్నారు అంటే మీరు రేపటి సమాజానికి ఆశాకిరణాలు. మీ కృషి వల్లే ఆరోగ్యవంతమైన భారతదేశం సాకారం అవుతుంది" అని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఫార్మసిస్ట్ ప్రాధాన్యం, ఆరోగ్యంపై అవగాహన కల్పించే ప్రసంగాలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకను మరింత వైభవంగా నిర్వహించారు.





# ప్రజల్లో పోషకార లోపాలను నిర్మూలించాలి





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, సెప్టెంబర్ 25)

స్థానిక పాఠశాలలో గురువారం అంగన్వాడి సూపర్వైజర్ విక్టోరియా ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ బి సుశీల దేవి మాట్లాడుతూ పిల్లలు మహిళల్లో ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రోత్సహించాలని, ప్రజల్లో పోషకార లోపాలను నివారించడానికి ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని ఆమె తెలిపారు. పిల్లల్లో ఊబకాయాన్ని పరిష్కరించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలని ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం చేపట్టారని ఆమె సూచించారు. అనంతరం స్థానిక వీధుల్లో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

# పొన్నలూరులో స్వచ్ఛత హి సేవ



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, సెప్టెంబర్ 25)

మండల కేంద్రమైన పొన్నలూరులో గురువారం ఎంపీడీవో డాక్టర్ సుజాత ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా ఆమె మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పాటించడం అందరి బాధ్యత అని ఆ మేరకు ప్రతి ఒక్కరు తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ పంచాయతీ భవనం పరిధిలో వీధులలో ఒక గంట పాటు సిబ్బందితో కలిసి పరిసరాలు శుభ్రపరిచి శ్రమదానం నిర్వహించారు. అదేవిధంగా క్లాస్ మిత్రులకి హెల్త్ క్యాంప్ నిర్వహించి పలు రకాలు టెస్టులు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గంధం స్వప్న, పంచాయతీ కార్యదర్శి నారాయణ, మండల టిడిపి నాయకుడు మండవ మురళీమోహన్, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది, ఆశ వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 8వ రాష్ట్రీయ పోషణ మాహ్ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, సెప్టెంబర్ 25)

స్త్రీ శిశు సంక్షేమ శాఖ కనిగిరి ప్రాజెక్ట్ ఆఫీస్ నందు 8వ రాష్ట్రీయ పోషణ మాహ్ వేడుకలు సీడీపీఓ సరోజిని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1000 రోజుల సంరక్షణ గురించి వివరిస్తూ బిడ్డ పుట్టిన గంట లోపు ముర్రుపాలు, ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలు, 7వ నెల నుండి అదనపు పోషకహారం ఇవ్వడం వలన "తల్లి బిడ్డల ఆరోగ్యం దేశానికీ సౌభాగ్యం" అన్న నానుడి నిజమవుతుందని తెలియచేసారు. ఈ కార్యక్రమానికి సూపర్వైసర్ లు పద్మజ, జరీనా, పార్వతి, సుమతి, మల్లేశ్వరి, ధనలక్ష్మి, అంగన్వాడీ వర్కర్స్ పాల్గొన్నారు.

## ఒంగోలులో స్వచ్ఛత హి సేవ





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 25)**

స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం జరుపుకొంటున్న ఏక్ దిన్ - ఏక్ గంటా - ఏక్ సాథ్ కార్యక్రమంలో భాగంగా ఒంగోలు నగరంలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ 1 దగ్గర గల జంగల్ క్లియరెన్స్ లో క్లియర్ చేయకముందు, క్లియర్ చేసిన తర్వాత ఎలా ఉందో ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ కే వెంకటేశ్వరరావు చూపించారు.

## సేవ్ కరేడు సేవ్ వినాయక విగ్రహం





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 25)**

సేవ్ కరేడు సేవ్ వినాయక విగ్రహం నెలరోజులు ప్రతిరోజు పూజలు చేసి గురువారం నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో హారతులు ఇచ్చి దేవుని దీవెనలు పొంది ఆనంద పొందారు. గ్రామ ఊరేగింపులో అత్యధికంగా పిల్లలు మహిళలు మరి గ్రామ ప్రజలు హాజరై సముద్రంలో నిమజ్జనం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ రైతు ఉద్యమ నాయకుడు మిరియం శ్రీనివాసులు, కలికి శివారెడ్డి, పాపన బోయిన లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## 27 నుండి రాష్ట్రస్థాయి సీనియర్ సెపక్ తక్రా పోటీలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 25)**

రాష్ట్ర సెపక్తక్రా సంఘం ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా సెపక్తల సంఘం ఆధ్వర్యంలో జిల్లా 27వ తేదీ నుండి 28వ తేదీ వరకు 35వ రాష్ట్రస్థాయి సీనియర్ స్త్రీ పురుషుల సెపక్తక్రా ఛాంపియన్షిప్ పోటీలను నిర్వహిస్తున్నట్టు ప్రకాశం జిల్లాప్రెసిడెంట్ యనమల సురేష్ కార్యదర్శి రవిప్రసాద్ ఒక ప్రకటన తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలను ప్రకాశం జిల్లాలో అనేకమార్లు నిర్వహించడం జరిగింది. జిల్లాలో సెపక్ తక్రా క్రీడలు గ్రామస్థాయిలో విస్తరింపజేసేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయని 27వ తేదీ నుండి జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు రాష్ట్రంలోని 17 జిల్లాల నుండి మహిళా పురుషుల జట్లు హాజరకానున్నాయని ఆయన తెలియజేశారు. రెండు రోజులపాటు జరిగే ఈ పోటీలను లీగ్ కమ్ లాకౌట్ పద్ధతిన నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారులకు ఉచిత భోజన వసతి ప్రకాశం జిల్లా సంఘం ఏర్పాటు చేస్తుందని తెలియజేశారు ఈ రాష్ట్ర స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర జిట్టుకు ఎంపిక చేసి వచ్చేనెల 23వ తేదీ నుండి 27వ తేదీ వరకు గోవాలో జరగనున్న 35వ జాతీయస్థాయి సెపక్తక్రా పోటీలో రాష్ట్ర జట్టు తరఫున పాల్గొంటారని అన్నారు.

# ప్రతి ఒక్కరు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### నగర పాలక సంస్థ కమీషనర్ కే వెంకటేశ్వరరావు, నగర మేయర్ గంగాడ సుజాత







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 25)**

స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం జరుపుకొంటున్న ఏక్ దిన్ - ఏక్ గంటా - ఏక్ సాథ్ కార్యక్రమంలో భాగంగా ఒంగోలు నగరంలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ 1 దగ్గర గల జంగల్ క్లియరెన్స్లో ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ కే. వెంకటేశ్వరరావు, నగర మేయర్ గంగాడ సుజాత పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ కమీషనర్ కే. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, స్వచ్ఛత హి సేవ కార్యక్రమములు ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17 అక్టోబర్ 2 వరకు జరుపుకుంటున్నామని తెలిపారు. వీటిలో భాగంగా ఈ రోజు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా అందరం కలిసి స్వచ్ఛత కోసం ఒక గంట శ్రమదానం అనే నినాదం తో (ఏక్ దిన్- ఏక్ గంటా-ఏక్ సాథ్) లో భాగంగా నగరపాలక సంస్థ సానిటరీ విభాగం అద్వర్యం లో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ 1 దగ్గర ల జుంగెల్ క్లియరెన్స్ లో నగరం లో గల అన్ని సచివాలయ సెక్రటరీలు, మెప్మా సంస్థ లు, బ్యాంకు ఉద్యోగస్తులు, ప్రజల భాగస్వామ్యంతో జంగల్ క్లియరెన్స్ చేయడం జరిగింది అని తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా వారితో పాటు వారి పరిసర ప్రాంతాలను పరిశుభ్రం గా ఉంచుకోవాలి అని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు కూడా వారి ఇంటి నుండి వచ్చే చెత్తను తడి, పొడి, హానికారక చెత్తలుగా వేరు చేసి నగరపాలక సంస్థ నుంచి వచ్చిన పారిశుద్ధ కార్మికులకు మాత్రమే ఇవ్వలసినిదిగా కోరారు. అనంతరం నగర మేయర్ సుజాత మాట్లాడుతూ ఈ రోజు స్వచ్ఛత హి కార్యక్రమం జరుపుకోవటం మాత్రమే కాకుండా, ప్రజలు అందరు కూడా ప్రతి రోజు వారి ఇంటి నుంచి వచ్చే చెత్తను సానిటరీ వర్కర్స్ కి మాత్రమే ఇవ్వాలి అని తెలిపారు. మన నగరంలో ముఖ్యంగా ఉన్న సమస్యలలో సింగల్ యూస్ ప్లాస్టిక్ అనేది చాల ముఖ్యమైనది అని, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం , నగరపాలక సంస్థ అధికారులు ఈ సింగల్ యూస్ ప్లాస్టిక్ అరికట్టడానికి ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ పూర్తిగా సఫలీకృతం అవటానికి ప్రజల అందరి సహకారం తప్పనిసరిగా ఉండాలి అని కోరారు. ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు పిలుపు మేరకు త్వరలోనే మన ఒంగోలు నగరం ని ప్లాస్టీ ఫ్రీ నగరం గా మార్చటానికి ప్రజలు అందరు కూడా అధికారులకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ సానిటరీ విభాగంలో మెరుగైన పనితీరు చేసిన సానిటరీ వర్కర్లకు మేయర్ , కమీషనర్ వారిని శాలువాలతో కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగరపాలక సంస్థ కమీషనర్ తో పాటు నగర మేయర్ గంగాడ సుజాత , మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీహరి , మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ వైష్ణవి , సానిటరీ సూపెర్వైజర్లు పిచ్చయ్య, బాబ్జి , సానిటరీ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, నగరంలోని అన్ని సచివాలయముల సెక్రటరీలు, నగర పాలకసంస్థ సిబ్బంది, యూనియన్ బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.

# కలుషిత నీటి వల్లే తురకపాలెంలో మాలల మృత్యుఘోష

### ప్రభుత్వం 28 మంది మాలల మృత్యువాత పై రూ.50 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 25)**





గుంటూరు జిల్లా తురకపాలెంలో కలుషిత నీరు తాగి మృత్యువాత పడ్డ 28 మంది మాలల కుటుంబాలకు 50 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. గురువారం తురకపాలెం మాల పల్లెను, మరణాలకు కారణమైన క్వారీ కుంటలను నీలం నాగేంద్రరావు అధ్యక్షతన వెళ్ళిన నిజ నిర్ధారణ కమిటీ పరిశీలించింది. అనంతరం నీలం నాగేంద్ర రావు మాట్లాడుతూ, మాలల మృత్యుఘోషపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించాలన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం వల్లే మాలలు మృత్యువాత పడ్డారన్నారు. తురకపాలెంలో డబ్బూరి సూర్య ప్రకాశ్ రావు అనే కాపు కులస్తుడు గ్రామ సర్పంచ్ అన్నారు. క్వారీలు నిర్వహించే కొందరు కాపు కులస్తులకు, పంచాయతీరాజ్ ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులకు మనుషుల ప్రాణాలంటే లెక్కలేదన్నారు. మాలల్ని మనుషులుగా కూడా చూడలేదన్నారు. 400 అడుగుల లోతు ఉన్న క్వారీ నుంచి కంకర రాయి తీస్తున్నారని, ఈ క్వారీలో సహజంగా ఊరిన నీటిని, వర్షాలకు వచ్చిన నీటిని ఇంజన్లతో తోడి, నిరుపయోగంగా ఉన్న మరో క్వారీ కుంటలోకి పంపు చేస్తున్నారన్నారు. నిరుపయోగంగా ఉన్న ఈ క్వారీ 2 తాటి చెట్ల లోతు ఉందన్నారు. ఈ గుంటకు అలుగు లేదన్నారు. అలాగే రాతి నేల కావడంతో ఇక్కడ నీరు ఇంకదన్నారు. ఈ కుంటలో పశుపక్ష్యాదుల కళేబరాలు, చుట్టు పక్కల పొలాల్లో చల్లిన ఎరువులు, క్రిమి సంహారక మందుల అవశేషాలు ఉన్నాయన్నారు. సంవత్సరాల తరబడి నిలబడి, శుభ్రం చెయ్యని ఈ నీటిని గత సంవత్సరం నుంచి డైరెక్టుగా మాల పల్లె ప్రజలు వాడుకునే నీళ్ళ ట్యాంకుకు పంపు చేశారన్నారు. భూగర్భ జలాలను ట్యాంకుకు పంపు చెయ్యాలంటే ఫిల్టర్ బెడ్డులోకి పంపి శుద్ధి చేసి, ఆ తరువాతే ట్యాంకుకు పంపుతారన్నారు. క్రిమిసంహారక మందులు, మృత కళేబరాల అవశేషాలు, క్వారీ డస్ట్ తో ఉన్న ఈ నీటిని ప్రజలు తాగేందుకు ప్రభుత్వ అధికారులు ఎలా అనుమతించారని నాగేంద్ర ప్రశ్నించారు. కుంట చుట్టూ కంచె లేదని, స్థానికులు ఒక్క లెట్రిన్ కూర్చుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక అగ్ర కుల నాయకులు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ మరణాలు సంభవించాయన్నారు. ఈ నీళ్లు బర్రె గొడ్లు కూడా తగవన్నారు. ఈ కలుషిత నీరు తాగి తీవ్ర అస్వస్థతకు గురై 28 మాల కులస్తులు మరణించారన్నారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకునేంత వరకూ తమ ఆందోళన కొనసాగుతుందన్నారు. నిజ నిర్ధారణ కమిటీలో స్థానికులతో పాటు డీహెచ్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవాది సుబ్బారావు, మాల మహాసభ మల్లెల వెంకట రావు, బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పొటికలపూడి జయరాం, మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, నీలాంబరం, కాకుమాను రవి, తదితరులు ఉన్నారు.

# స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాలపై సమీక్ష



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 25)**

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాహాధికారి ఛాంబర్ నందు కుటుంబ , సంక్షేమ శాఖ కమిషనర్ వీడియో కాంఫరెన్సెస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని జాతీయ కార్యక్రములపై ముఖ్యంగా కాలానుగుణంగా సంక్రమించు వ్యాధుల నివారణ జ్వరంతో బాధపడుచుకున్న వారిని గుర్తించి స్వత్వర చికిత్య స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రములపై సమీక్షా సమావేశము నిర్వహించారు. గృహసందర్శములు పక్కాగా నిర్వహించి జ్వరముతో బాధపడుచున్న వారిని గుర్తించి వారికీ రక్త పరీక్ష చేసి స్వత్వర చికిత్యను అందించవలసినదిగా ఆదేశించారు. జ్వరము, మలేరియా, లేక చికున్ గున్యా గా నిర్ధారణ అయితే వారికీ శాశ్వత చికిత్యను అందించి కుటుంబములో వారి అందరికి రక్తపరీక్ష చేయవలసినదిగా ఆదేశించారు. సిబ్బందికి రక్తనమునలను లక్షములను కేటాయించి ప్రతిరోజు పర్యవేక్షకులు వైద్యాధికారి, సబ్ యూనిట్ అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. రిపోర్టులను ఐ.డి.ఎస్.పి. విభాగమునకు సంబంధిత ఫోరంలో నింపవలసినదిగా తెలిపారు. ప్రసుత్తం జరుగుతున్న స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రములపై ప్రతిరోజు నివేదికలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలమునకు సమర్పించవలసినదిగా తెలిపారు. వివిధ వ్యాధుల సంభవించిన మరణములను సకాలములో నిర్ణిత సమయములోగా నమోదు చేయవలసినదిగా ఆదేశించారు. ప్రతి శుక్రవారం అన్ని సచివాలయముల యందు విడిగా ఫ్రైడే - డ్రైడే కార్యక్రము నిర్వహించి ప్రజలకు కార్యక్రము ముఖ్య ఉదేశ్యం అని ఆదేశించారు. ఈ కార్యమంలో జిల్లా వైద్య , ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు , అన్ని ప్రోగ్రామ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బెంగుళూరు - కడప - విజయవాడ ఎక్స్‌ప్రెస్ వే పనులను నిర్దేశించిన సమయంలో త్వరగా పూర్తి చేసేలా చర్యలు

## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 25)

బెంగుళూరు - కడప - విజయవాడ ఎక్స్ప్రెస్ వే పనులను నిర్దేశించిన సమయంలో త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, అధికారులను, కాంట్రాక్ట్ ప్రతినిధులను ఆదేశించారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణతో కలిసి తాళ్ళూరు వద్ద జరుగుచున్న బికెవి ఎక్స్ప్రెస్ వే పనులను పరిశీలించి అధికారులు, సంబంధిత నిర్మాణ ప్రతినిధుల నుండి వివరాలను అడిగితెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ తాళ్ళూరు తహసిల్దార్ కార్యాలయంలో నేషనల్ హైవే అధికారులు, బికెవి నిర్మాణ కాంట్రాక్ట్ ప్రతినిధులతో సమావేశమై ప్యాకేజీ వారిగా పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ ఎక్స్ప్రెస్ వే నిర్మాణ పనులు ప్రకాశం జిల్లా పరిధిలో మొత్తం 5 ప్యాకేజీ ల్లో 110 కిలో మీటర్ల మేర పనులు జరుగుచున్నవని, 2026 మే నెలాఖరు నాటికి ఈ పనులు పూర్తి చేయాల్సి ఉందని, ఈ రోడ్డు నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ ప్రక్రియ పూర్తి కావడం జరిగిందని నేషనల్ హై వే పిడి, జిల్లా కలెక్టర్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని రోజు వారీ లక్ష్యాలను నిర్దేశించుకొని నిర్ణీత సమయంలో ఎక్స్ ప్రెస్ వే పనులను పూర్తి చేయాలన్నారు. నిర్మాణానికి సంబంధించి క్షేత్ర స్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్, నిర్మాణ కాంట్రాక్ట్ ప్రతినిధులకు సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట నేషనల్ హై వే పిడి అనిల్ కుమార్, ఇంచార్జి ఆర్డీఓ కళావతి, రెవెన్యూ, రోడ్డు నిర్మాణ కాంట్రాక్ట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







# గజలక్ష్మి దేవి అలంకారంలో అమ్మవారు

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టెంబర్ 25)



బద్వేల్ పట్టణంలోని స్థానిక పోరుమామిళ్ల రోడ్డులో ఉన్నటువంటి శ్రీ మహాలక్ష్మీదేవి శరన్నవరాత్ర మహోత్సవాలలో భాగంగా నాల్గవ రోజు గజలక్ష్మి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ పి.వి.ఎస్.ప్రసాద్, సెక్రెటరీ కొలిశెట్టి ఆదినారాయణ (రమేష్), ట్రెజరర్ చీదర్ల వెంకటసుబ్బయ్య మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుండి మూల విరాట్‌కు పంచామృతభిషేకం, వివిధ రకాల విశ్లేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

# ఎస్సీ కార్పొరేషన్ రుణాలను తక్షణమే విడుదల చేయాలి

## సుజన్ మాదిగ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 25)

కూటమి అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం దాటుతున్నా రుణాలు అందించడంలో జాప్యం చేయటం ఆందోళన కలిగిస్తుందని సుజన్ మాదిగ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో షెడ్యూల్ కులాలకు అందించాల్సిన బ్యాంకు లింకేజీ రుణాలు, ఎన్ ఎస్ ఎఫ్ డి సి, రుణాలు, ఎన్ ఎస్ కే ఎఫ్ డి సి రుణాలను అందించడంలో,ఎన్డీఏ కూటమి ప్రభుత్వం జాప్యం చేయటం వలన, షెడ్యూల్ కులాలకు చెందిన నిరుద్యోగులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని రాష్ట్ర మాదిగ సంక్షేమ పోరాట సమితి అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ తెలియజేశారు. గురువారం ఒంగోలులోని ఎం ఎస్ పి ఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, కూటమీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి షెడ్యూల్ కులాల నిరుద్యోగ యువతీ ,యువకులు బ్యాంకు లింకేజీ సబ్సిడీ రుణాల కొరకు ఒక సంవత్సరం కాలంగా ఆశగా ఎదురుచూస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం రుణాల అందించడంలో జాప్యం చేస్తున్నారని సుజన్ మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. దీని ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, ఎంతో ఆశగా ఎదురుచూసిన నిరుద్యోగులకు నిరాశ మిగులుతుందన్నారు. గత మార్చి, ఏప్రిల్ నెలలో రుణాలు అందించాలని నోటిఫికేషన్ ఇచ్చినప్పటికీ, వాటిలో షెడ్యూల్ కులాల యువతి, యువకులకు ఉపయోగపడే యూనిట్లు లేవని, దీంతోపాటుగా అభ్యర్థి వయోపరిమితి వయస్సు గడువు కూడా పెంచాలని, మాదిగ సంక్షేమ పోరాట సమితి, ప్రజాసంఘాలు కోరిక మేరకు ఆ రుణాలను వాయిదా వేశారని, తిరిగి వాటిని అమలు చేయటంలో నెలలు తరబడి జాప్యం జరుగుతుందన్నారు.తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి, రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి చొరవ తీసుకొని, ఈ సమస్యను తీసుకువెళ్లి సత్వరమే పరిష్కారం చూపాలని సుజన్ మాదిగ కోరారు. 2025 ఆర్థిక సంవత్సరం వచ్చే మార్చినాటికి పూర్తవుతున్న తరుణంలో,బ్యాంకు లింకేజీ రుణాలు ,ఎన్ఎస్ఎఫ్డిసి రుణాలు, ఎన్ఎస్ కేఎఫ్డిసి రుణాలను, రాష్ట్రంలోని షెడ్యూల్ కులాల నిరుద్యోగ యువతీ ,యువకులకు అందించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్దె త్యాగరాజు, డి.అప్పారావు, ఎమ్మెస్ పిఎస్ ప్రతినిధులు పత్రా బంగారం, తేళ్ల జయకుమార్, కత్తి శేషారావు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి దేవాలయంలో వైభవంగా తోటోత్సవం




(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టెంబర్ 25)

బద్వేల్ పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డులోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో గురువారం దసరా ఉత్సవాలలో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ ఓరుగంటి సీతారామ శర్మ, ప్రసాద్ ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుండి స్వామి వారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాల్లో శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయం కమిటీ ఆలయ శాశ్వత ధర్మకర్త ప్రొద్దుటూరు కిషోర్ కుమార్, అధ్యక్షులు దేవతి సురేంద్ర, వైస్ ప్రెసిడెంట్ వడ్లపూడి నాగభూషణం, తిరివీధి లక్ష్మణరావు, ఓబుల శెట్టి చిన్న సుబ్బరాయుడు, జాయింట్ సెక్రెటరీ చిప్పగిరి ఆంజనేయులు, దేవతి వెంకట సుధాకర్, యువజన సంఘం గౌరవ అధ్యక్షులు పత్తి సాయిపవన్, ప్రెసిడెంట్ చిన్ని సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ ప్రొద్దుటూరు సాయి కార్తీక్, ఇమ్మడిశెట్టి హరి మనోజ్, సెక్రెటరీ గూడూరు తరుణ్, నవీన్ సముద్రాల, అడ్వైజర్ కొప్పరపు తరుణ్, జాయింట్ సెక్రటరీ మిట్ట సాయికుమార్, చీదెల్ల జగదీష్, ట్రెజరర్ ఓరుగంటి సాహసమిత్ర, కొప్పరపు గురు అంకిత్, జాయింట్ ట్రెజరర్ సముద్రాల సుబ్బారావు, మిట్టా సతీష్ కుమార్, పలువురు యువజన కమిటీ సభ్యులు పాల్గొన్నారు. రాత్రి జగన్మోహిని అలంకారం (తోటోత్సవం) దేవి అలంకారంతో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక ఉభయ దాతలు గాయల్ల నూరు వెంకటరమణ సతీమణి హేమమాలిని కుమారుడు వెంకటమోహన్ సతీమణి మౌనిక వారి కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాలను అందజేయడం జరిగింది. దసరా మహోత్సవం పురస్కరించుకొని స్వామివారిని దర్శించుకునేందుకు విసెస సంఖ్యలో భక్తులు తరలివచ్చి కాయా, కర్పూరం సమర్పించుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ, ఎస్టీ ఫైనాన్స్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఎండి నాయక్, మాదిగ వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవిని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు హల్చల్ జహీర్



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 25)

తాడేపల్లిలోని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ ఫైనాన్స్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఎండి నాయక్‌ను, ఆంధ్రప్రదేశ్ మాదిగ వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవిని వారి కార్యాలయాల్లో గురువారం పొదిలి జనసేన నాయకులు హల్చల్ జహీర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి అభినందనలు తెలిపారు.

# బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా పండిట్ దీన్‌దయాళ్ జయంతి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 25)



ఒంగోలులోని బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఆయనకు బిజెపి కార్యకర్తలు.నాయకులు. ఘనముగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నిర్మలా కిషోర్ మాట్లాడుతూ పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జీవితము మొత్తం ప్రజాసేవకు అంకితము చేసారు అన్నారు. అంత్యోదయ సిద్ధాంత కర్త. ఏకాత్మతా మానవతా వాది గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడుతూ సమైక్య భారత దేశంకోసం ఆయన వ్యాసాల ద్వారా రచనల ద్వారా యువతను ఉత్తేశ పరిచిన గొప్ప మానవతావాది పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ గారు అని కొనియాడారు. బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ గోపీ శ్రీనివాస్ మాట్లాడుతూ పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ గొప్ప మానవతావాది అని రాజకీయంగా ఒక జాతీయ భావాలు కలిగిన భారతీయ జనసంఘ్ పార్టీనీ స్థాపించి మంచి ఆదర్చ భావాలు కలిగిన వ్యక్తులు పార్టీలో చేరి పనిచేయడం మూలముగా అదే జనసంఘ్ పార్టీ ఈ రోజు బీజేపీ గా అవతరించి మోడీ గారి నాయకత్వంలో ముందుకెళ్లుతోందని కొనియాడారు. బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ మాట్లాడుతూ పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ఆలోచనా విధానం తోనే అనేక మంది వ్యక్తులు పార్టీ లోచేరి ఈ రోజు బిజెపి రూపంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో 3సార్లు దేశానికి ప్రధాన మంత్రిగా ఉంటూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల గుండెల్లో చిర స్థాయిగా వెలుగొందుతున్న మహోన్నత వ్యక్తి నరేంద్ర మోడీ రూపంలో ఈ దేశానికి అందించిన సిద్ధాంత కర్త పండిట్ దీన దయాళ్ ఉపాధ్యాయ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీ సెగ్గెం శ్రీనివాసరావు మాట్లాడుతూ పండిట్ ఉత్తర ప్రదేశ్ లో ఒక మారుమూల గ్రామంలో జన్మించిన వ్యక్తి పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ అని గొప్ప జాతీయ వాది అని కొనియాడారు. ఈ కార్యక్రమములో బిజెపి జిల్లా కార్యదర్శి విజయరావు, శివాజీ యాదవ్, పి.దామోదర్ శ్రీలక్ష్మి, వై.సత్యవతి, విజయలక్ష్మి, జె.రమాదేవి.ఒంగోలు అసెంబ్లీ కో కన్వీనర్ ఐ.సీతారామయ్య. కాటా రాధా కృష్ణమూర్తి , కొఠారి సుధాకర్ యాదవ్, పి.తిరుమలరావు. రాజేష్ వర్మ, పి.మధు యాదవ్. సంజీవ్ కుమార్, వై. సిరీస్, పి.మోజి, తానీ కొండసురేష్ యాదవ్, గుర్రం సత్యనారాయణ, అనేక మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొదిలిలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 25)

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పొదిలి యూనియన్ బ్యాంక్ ఎదురుగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ్ చిత్రపటానికి పూలమాలలర్పించి, ఆయనను స్మరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పొదిలి టౌన్ అధ్యక్షుడు



యుద్ధం మహేష్, ప్రధాన కార్యదర్శి ఎస్‌డి ఖాదర్ భాషా, సీనియర్ నాయకులు మాగులూరి రామయ్య, మెహబూబ్ భాష, యూత్ ప్రెసిడెంట్ ఎస్‌కె రఫీ, నూతక్కి నాగేశ్వరరావు, పువ్వాడ నారాయణ తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ భారతీయ రాజకీయ చరిత్రలో విశిష్ట స్థానాన్ని సంపాదించారని, ఆయన ప్రతిపాదించిన "ఏకాత్మ మానవతావాదం" సిద్ధాంతం సమాజ అభ్యున్నతికి మార్గదర్శకమని అన్నారు. సమాజంలోని చివరి వ్యక్తి అభివృద్ధి చెందాలనే "అంత్యోదయ" భావన ఆయన ఆలోచనలలో ప్రధానమని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ, ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగి ప్రజలకు సేవ చేయాలని తీర్మానించారు.

# ద్విచక్ర వాహన దొంగలు అరెస్టు

## రూ.13.50 లక్షల విలువైన 19 ద్విచక్ర వాహనాలు స్వాధీనం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 25)

ద్విచక్ర వాహనాలు దొంగతనం చేసిన దొంగలను ఒంగోలు సిసిఎస్, తాలుకా పోలీసులు గురువారం అరెస్ట్ చేసారు. వారి వద్ద నుంచి సుమారు రూ.13.50 లక్షల విలువ గల 19 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. గురువారం సిసిఎస్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు కేసు వివరాలు వెల్లడించారు. తాళ్ళూరి గాబ్రియల్, బండారు నవీన్, ఓ మైనర్ బాలుడు లు స్వస్థలం గురువాయపాలెం గ్రామం, నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా, వీరు ముగ్గురు ఒకే ఊరికి చెంది ఉండి స్నేహితులుగా ఉంటూ, జల్సాలకు అలవాటుపడి సులభంగా డబ్బులు సంపాదించాలని పలు ప్రదేశాలలో నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనాలు దొంగిలించారు. బండారు నవీన్, జువైలైన్ పై నరసరావు పేట ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో 6 ద్విచక్ర వాహనాల దొంగతనం కేసులు నమోదయ్యాయన్నారు. అదే విదంగా ఒంగోలు టౌన్ పి.ఎస్ పరిధిలో బజాజ్ పల్సర్ మోటార్ బైకుల కేసులు 5, ఒంగోలు 1 టౌన్ పిఎస్ పరిధిలో హెచ్ఎఫ్ డీలక్స్ మోటార్ బైకుల కేసులు 3, ఒంగోలు తాలూకా పిఎస్ పరిధిలో కేటీఎం బైక్ కేసు 1, హోండా యునికాన్ బైక్ కేసు1, బజాజ్ పల్సర్ మోటార్ బైకుల కేసులు 3, హెచ్ఎఫ్ డీలక్స్ మోటార్ కేసులు 3, టంగుటూరు పిఎస్ పరిధిలో హోండా సీబీ షైన్, మోటార్ బైక్ 1, హీరో ఫ్యాషన్ ప్రో మోటార్ బైక్ కేసులు 2, అద్దంకి పి.ఎస్ పరిధిలో బజాజ్ పల్సర్ మోటార్ బైకు ఒకటి నమోదయ్యాయన్నారు. ఈ కేసును ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఒంగోలు సి.సి.ఎస్ సీఐ ఎస్ జగదీష్, తాలూకా సీఐ టి విజయకృష్ణ, ఎస్ఐ హరిబాబు, ఒంగోలు సిసిఎస్ సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి దర్యాప్తు ప్రారంబించి గురువారం ఉదయం 9 గంటలకు ఒంగోలు పట్టణంలోని నేతాజీ కాలని అవుట్ కట్స్ వద్ద పై ముగ్గురిని అదుపులోనికి తీసుకొని వీరి వద్ద నుండి 19 ద్విచక్ర వాహనాలు స్వాధీనపరిచినట్లు డిఎస్పీ తెలిపారు. కేసులను చేధించుటలో ప్రతిభ కనపరిచి, చోరి కాబడిన ద్విచక్ర వాహనాలు రికవరీ చేసిన ఒంగోలు సి.సి.ఎస్ సీఐ ఎస్ జగదీష్‌ని, తాలూకా సీఐ టి విజయకృష్ణ, ఎస్ఐ హరిబాబు, ఒంగోలు సి. సి.ఎస్ సిబ్బంది, ఎస్ఐ వి వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ ఎస్కే ఖాజా వలి, కానిస్టేబుల్స్ కె రవి, సీహెచ్ అంజిబాబు, పి రఘులను జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.





# పండిట్ దీన్ దయాళ్ కి ఘననివాళి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 25)

భారతీయ జనతాపార్టీ సిద్ధాంత కర్త పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను ఒంగోలులోని డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ వికసిత భారత్ ట్రస్ట్ ఆఫీస్ లో జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సెల్స్ - కో కన్వీనర్ డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి ఘన నివాళులు అర్పించారు. పండిట్ దీన్ దయాళ్ అనేకమందికి ఆదర్శం అని, ఆయన జీవితం మొత్తం ప్రజాసేవకే అంకితం చేసిన గొప్ప వ్యక్తి అని కల్యాణ్ చక్రవర్తి అన్నారు. ఉత్తర్ ప్రదేశ్‌లో అతిసామాన్య కుటుంబంలో పుట్టిన ఆయన సంఘ్, బీజేపీ కోసం ఎంతో చేశారని గుర్తు చేసుకున్నారు. చిన్న వయసు నుంచే సమాజం, స్వదేశీ, స్వధర్మం, దేశ సంస్కృతి లాంటి వాటికి ఆకర్షితులై, వాటిపై అధ్యయనాలు చేసి దేశం కోసం పాటుపడిన వ్యక్తి దీన్ దయాళ్ అని కల్యాణ్ చక్రవర్తి అన్నారు. బీజేపీని పటిష్టం చేసేందుకు ఆయన ఎంతో కృషి చేశారని, తద్వారా ప్రియతమ ప్రధాని మోడీ లాంటి గొప్ప నాయకులు దేశానికి సేవ, దేశాన్ని అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బి. ఆంజనేయులు, జిల్లా మాజీ కార్యదర్శి శివాజీయాదవ్, జిల్లా కార్యదర్శి విజయరావు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దుంప కోటిరెడ్డి, జిల్లా ఐటీ కన్వీనర్ గుర్రం సత్యనారాయణ, ఒంగోలు మండల 5 అధ్యక్షులు గరికపాటి వంశీకృష్ణ, ఒంగోలు మండలం 2 అధ్యక్షురాలు శ్రీ లక్ష్మీ, బీజేపీ నాయకులు సత్యవతి, కావూరి వాసు, సతీశ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ





(షణ్ముఖ వెలుగు, అద్దంకి, సెప్టెంబర్ 25)

అద్దంకి మండలం చిన కాశీగా ప్రసిద్ధిగాంచిన శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో అద్దంకి ఎంపిడిఓ వరూధిని గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్మార్ట్ రేషన్ కార్డులను" పంపిణీ చేసి స్మార్ట్ కార్డు ద్వారా బహుళ ప్రయోజనాలు పొందవచ్చునని లబ్ధిదారులకు వివరించారు. గ్రామంలోని స్థానిక ఎస్సీ కాలనీలో స్వచ్ఛత హి సేవ, ఏక్ దిన్, ఏక్ సాత్, ఏక్ గంట కార్యక్రమంలో భాగంగా కాలనీ వాసులతో సమావేశమై మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉండాలని ప్రధాన ఇంటి పరిసరాలలో చెత్త వలన రాకపోకలు అంతరాయం కలుగుతుందని మణికేశ్వరం గ్రామాన్ని స్వచ్ఛ మణికేశ్వరం దిశగా అందరూ కలిసికట్టుగా అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు షేక్ కరిముల్లా, బడావలి, ఆదినారాయణ, ఈసు, మాధ్యూస్, రూబేను, బలరామిరెడ్డి, వర్ధన్ రావు, పున్నయ్య, ఫకీర్, తిమోతి, ప్రకాష్, అనిల్, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దసరా సెలవుల్లో సరదా కోసం ఈతకు వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు

### మీ కుటుంబ సభ్యులకు గర్భశోకాన్ని కల్గించవద్దు

### ఈత సరదా మృత్యు పరదా కాకూడదు

### పిల్లలు ఈతకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచన

### జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 25)

ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల ప్రకాశం జిల్లాలోని వాగులు, వంకలు, చెరువులు, కుంటలు, కాలువలు పూర్తిగా నిండిపోయాయి. నీటి మట్టం పెరగడం వల్ల అనేక చోట్ల ప్రమాదకర పరిస్థితులు ఏర్పడినట్లు గమనించబడింది. దసరా సెలవుల నేపథ్యంలో గ్రామాలు, పట్టణాల శివార్లలో ఉన్న చెరువులు, బావులు, కాలువల్లో పిల్లలు, యువకులు ఈతకు వెళ్లడం వల్ల ప్రమాదకరమైన ఘటనలు జరగొచ్చని జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు హెచ్చరించారు. చిన్నారులు, విద్యార్థులు, యువకులు తమ విలువైన ప్రాణాలను సరదా కోసం ప్రమాదంలోకి నెట్టుకోకూడదని ఆయన అన్నారు. జిల్లాలోని అన్ని చెరువులు, జలాశయాలు, నీటి ప్రవాహ ప్రాంతాల్లో పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారో గమనించి, ఈతకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఈత రాకున్నా ఇతరుల ఒత్తిడికి లోనై నీటిలోకి దిగకుండా అడ్డుకోవాలని సూచించారు.

ఈతకు వెళ్లే ముందు పాటించవలసిన జాగ్రత్తలు....

నీటిలోతు ఎంత ఉందో సురక్షితమైన విధానాలతో అంచనా వేయాలి. (కర్ర, పరికరం, పొడవైన వస్తువు) నీటి ప్రవాహం తక్కువగా ఉన్న ప్రాంతాలలో మాత్రమే ఈతకు ప్రయత్నించాలి. మద్యం సేవించి నీటిలోకి దిగడం అత్యంత ప్రమాదకరం. విహార యాత్రల సమయంలో లోతు తక్కువ ప్రాంతాల్లో మాత్రమే స్నానం చేయాలి. చెరువులు, బావులు, కాలువల్లో ప్రమాదాలను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఈత రాకున్నా, స్నేహితుల బలవంతం చెయ్యరాదు. ఇటీవల వర్షాల దృష్ట్యా జిల్లాలో అనేక ప్రాంతాల్లో నీటి మట్టం ప్రమాదకర స్థాయికి చేరిందని, అందువల్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రాణాల పరిరక్షణకే ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఎస్పీ స్పష్టంగా సూచించారు.

# డిజిటల్ హెల్త్ రికార్డ్‌లతో మేలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 25)

డిజిటల్ హెల్త్ రికార్డ్ లు వైద్య ఆరోగ్య సిబ్బందికి మాత్రమే కాకుండా పేషెంట్లకు ఎంతో మేలు చేస్తాయని ఈ మేరకు హెల్త్ రికార్డ్ లు ఆన్లైన్ చేయడంలో అందరూ నిష్ణాతులు కావాలని జి జి హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు పిలుపునిచ్చారు. అయుష్మాన్ భారత్, ఏడీడీఎం హెల్త్ రికార్డ్ ఈ హాస్పిటల్‌లో భాగంగా వైద్యులకు, సిబ్బందికి నిర్వహించిన శిక్షణా శిబిరాన్ని ఆయన గురువారం జి జి హెచ్ లో ప్రారంభించారు. ఈ సందర్భగా అయిష్మాన్ భారత్ ఉద్దేశాన్ని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని, ఎక్కడికైనా వెళ్లి పేషంట్ వైద్యం పొందేందుకు అవకాశం వుంటుంది అని అన్నారు. ఏబీడీఎం నోడల్ అధికారి డా ఉదయ భాస్కర్ అధ్యక్షత వహించగా, స్టేట్ నోడల్ అధికారి సుశీల రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారు. అడ్మినిస్ట్రేటర్ డా అద్దయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతేక శ్రద్ధ తీసుకొని డిజిటల్ హెల్త్ కు అధిక ప్రాధాన్యత ఇస్తుందని దీనిని అందరూ గమనం లోకి తీసుకుని సంకేత నైపుణ్యం సాధించాలని ఆకాంక్షించారు. సీఎస్ఆర్ఎంవో డాక్టర్ మాధవి లత మాట్లాడుతూ ఇప్పటికే పలు విభాగాల్లో ఈ హాస్పిటల్ నమోదు లో ముందు ఉన్నామని మరింత మంది పేషెంట్ల డాటా నమోదు చేయాలన్నారు. డెప్యూటీ సూపరింటిండెంట్ డాక్టర్ ఎన్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల ఓ పి విభాగంలో ఏబీడీఎం ద్వారా పేషంట్స్ ఓ పి పొందుతున్నారు ఇందుకు గాను ప్రభుత్వం నుంచి జి జి హెచ్ కు ప్రోత్సాహకం లభించింది అన్నారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ సూపరింటిండెంట్ డాక్టర్ తిరుపతిరెడ్డి, డెప్యూటీ సీఎస్ఆర్ఎంవో డాక్టర్ చెంచయ్య, రోల్ ఔట్ మానేజర్ సాయి, హెచ్‌వోడీలు డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ సంధ్యా, డా క్టర్ గోపికృష్ణ, తదితరుల పాల్గొన్నారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# ప్రజల ఆరోగ్యానికి పరిసరాల పరిశుభ్రతే సోపానం




## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్‌కుమార్

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టెంబర్ 25)**

ప్రజల ఆరోగ్యానికి పరిసరాల పరిశుభ్రతే సోపానమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. గురువారం చీరాలలో నిర్వహించిన స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెహ్రూ కూరగాయల మార్కెట్ కూడలి నుండి క్లాక్ టవర్ వరకు రోడ్లను శుభ్రపరచి శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ఆయన అన్నారు. పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని ఆయన తెలిపారు. పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఇల్లు, ప్రతి వీధి శుభ్రంగా ఉండాలని ఆయన తెలిపారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరుచేసి మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని ఆయన తెలిపారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని, ప్రతి ఒక్కరూ చెట్లను నాటి వాటిని సంరక్షించాలని ఆయన తెలిపారు. చెట్లను పెంచటం వలన పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చు అని ఆయన అన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధించాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వాడకుండా వస్త్రంతో తయారుచేసిన సంచులను మాత్రమే వాడాలని ఆయన అన్నారు. నెహ్రూ కూరగాయల మార్కెట్ నుండి క్లాక్ టవర్ వరకు ఉన్నటువంటి ప్రతి షాపును ఆయన తనిఖీ చేశారు. షాపులో ప్లాస్టిక్ వాడకం ఉందా లేదా అని షాపు యజమానులను అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి స్వచ్ఛ బాపట్ల జిల్లా దిశగా ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. అనంతరం క్లాక్ టవర్ కూడలిలో ఏర్పాటుచేసిన మానవహారంలో పాల్గొని స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చీరాల రెవిన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్, చీరాల మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, చీరాల తహసిల్దార్ గోపికృష్ణ, చీరాల రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.







# బాపట్లను ప్రథమ స్థానంలో నిలిపేలా కృషి చేయాలి



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టెంబర్ 25)**

స్వచ్ఛతాహి సేవల్లో బాపట్ల జిల్లాను ప్రథమ స్థానంలో నిలపడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో గురువారం ఆయన కలెక్టరేట్ నుంచి వీక్షణ సమావేశం నిర్వహించారు. స్వచ్ఛతాహి కార్యక్రమాలు జిల్లాలో విరివిగా జరపాలని కలెక్టర్ చెప్పారు. 461 పంచాయతీలలో మురికి కూపాలుగా ఉన్న ప్రాంతాలను గుర్తించి శుభ్రం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మాదిరిగా అక్టోబర్ రెండో తేదీ వరకు పారిశుద్ధ్య కార్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వహించాలని అధికారులకు ఆయన మార్గ నిర్దేశం చేశారు. ఆ ప్రాంతాలను శుభ్రం చేసి సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. అదే క్రమంలోనే మొక్కలు నాటాలన్నారు. పబ్లిక్ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, వాటిని పరిశుభ్రంగా ఉంచడమే అధికారులకు లక్ష్యం కావాలన్నారు. అన్ని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ర్యాలీలు నిర్వహించాలన్నారు. విద్యార్థులకు క్విజ్, వక్తృత్వ, తదితరమైన పోటీలు నిర్వహించాలన్నారు. మున్సిపల్, పంచాయతీ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోనూ స్వచ్ఛత కార్యక్రమాలు విధిగా జరపాలన్నారు. ఈ కార్యక్రమాలపై ఎంపీడీవోలకు నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. పట్టణ గ్రామీణ ప్రాంతాలకు మంజూరైన సామాజిక మరుగుదొడ్లు వేగంగా నిర్మించాలని కలెక్టర్ తెలిపారు. 342 సామాజిక మరుగుదొడ్లు జిల్లాకు మంజూరు కాగా, నేటి వరకు 223 మరుగుదొడ్ల నిర్మాణం మొదలు పెట్టకపోవడం ఏమిటని ఆరా తీశారు. నిజాంపట్నంలో 55 నిర్మాణమే మొదలు పెట్టకపోవడం ఏమిటని వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా నిర్మాణాలు మొదలుపెట్టి పూర్తి చేయాలన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజనలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. చెత్త సంపద కేంద్రాల ద్వారా వర్మీ కంపోస్ట్ ఎరువును అభివృద్ధి చేయాలన్నారు. పద్ధతి ప్రకారం వాటిని విక్రయించేలా కృషి చేయాలన్నారు. ముఖ్యంగా పురపాలక సంఘాలలోని ప్రధాన కాల్వలన్నిటిలో పూడికతీత పనులు చేపట్టాలన్నారు. మురికి తొలగించాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని తాగునీటి చెరువులని క్లోరినేషన్ చేయాలన్నారు. మున్సిపల్, పంచాయతీ అధికారులు చేపట్టిన కార్యక్రమాలు, పనులన్నిటిని ఆన్ లైన్ లో నిక్షిప్తం చేయాలన్నారు. జిల్లా పరిషత్ సీఈఓ వారంలో మూడు రోజులు సంబంధిత గ్రామాలలో క్షేత్ర పరిశీలన చేయాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్, ఆయా శాఖల జిల్లా అధికారులు, డీపీఓ ప్రభాకర్‌రావు, మున్సిపల్ కమిషనర్లు, ఎండిఓలు, తదితరులు పాల్గొన్నారు.

# చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో వైభవంగా శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు

### శ్రీ కాత్యాయని దేవి అలంకరణతో భక్తులకు దర్శన భాగ్యం కలిగించిన అమ్మవారు

### 108 పట్టు చీరల అలంకారంతో భక్తులను అనుగ్రహించిన వాసవి అమ్మవారు

**(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, సెప్టెంబర్ 25)**

చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి నాలుగవ రోజు గురువారం పార్వతీ దేవి అమ్మవారు శ్రీ కాత్యాయనీ దేవి అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చారు. శ్రీ దేవీ శరన్నవరాత్రి వేడుకలు సందర్భంగా శ్రీ హరిహర క్షేత్రంలో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమశ్వరి అమ్మవారికి శిద్దా లక్ష్మి పద్మావతి ఆధ్వర్యంలో 108 పట్టు చీరల అలంకారం భక్తి పారవశ్యం పెల్లుబికింది. మహిళా భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారికి పట్టు చీరలు సమర్పించి స్వయంగా అలంకరించడం విశేషంగా నిర్వహించారు. వినూత్నంగా జరిగిన అమ్మవారి పట్టు చీరల అలంకారం చూడటానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. శుక్రవారం మహా లక్ష్మి దేవి అలంకారం, రూ.5 లక్షలతో కరెన్సీ నోట్ల అలంకారంతో భక్తులకు అమ్మవారు దర్శన భాగ్యం కలిగిస్తారని శిద్దా లక్ష్మి పద్మావతి తెలిపారు. శిద్దా వెంకటేశ్వర్లు, శ్రీమతి వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు, అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా సాయి బాబా దంపతులు, చలువాది బదరీ నారాయణ, కొణిజేటి సువర్ణ, గాదంశెట్టి లక్ష్మి, చలువాది మాధవి, కూరపాటి ధనలక్ష్మి, దాట్ల సువర్చల, ఏ అరుణ, మహిళా భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# గిద్దలూరు నుంచి రాష్ట్ర రణబేరికి బయలుదేరిన ఉపాధ్యాయులు



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 25)**

గిద్దలూరు మండలానికి చెందిన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కు చెందిన ఉపాధ్యాయులు మండల అధ్యక్షులు పిచ్చయ్య ఆధ్వర్యంలో గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరగనున్న రాష్ట్ర రణబేరి కార్యక్రమానికి ఎక్కువ సంఖ్యలో గురువారం బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సమస్యలు, ఆర్థిక బకాయిలు, సర్వీస్ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకుండా మొండి వైఖరి విధానాన్ని వ్యతిరేకిస్తూ ఉపాధ్యాయులు నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 6000 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నట్లు పిచ్చయ్య తెలిపారు.

# ఘనంగా పండిత్ దీన్ దయాల్ జయంతి వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 25)**

పట్టణంలోని దోర్నాల బస్టాండ్ సెంటర్లో గల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి నియోజకవర్గ నాయకులు పివి కృష్ణారావు అధ్యక్షతన పండిట్ దీన దయాల్ జయంతి నిర్వహించారు. పండిత్ దీన దయాల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ సమాజ సేవకు ఉపయోగపడే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాత ఆంజనేయులు, ప్రవీణ్, లక్ష్మీ, డాక్టర్ కిరణ్ కుమార్, శివప్రసాద్, వలి, రామయ్య, మహబూబ్ ఖాన్, వెంకటేశ్వర్‌రెడ్డి, రాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రీ దేవి అలంకరణలో అమ్మవారు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 25)** శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ఆమలక లక్ష్మీనారాయణ స్వామివారి దేవస్థానం జవహర్ నగర్ కాలనీ నందు దసరా శరన్నవరాత్రుల మహోత్సవాలు ఘనంగా నిర్వహించుచున్నారు. గురువారం ఈ గాయత్రీ దేవి అమ్మవారి అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ రోజు ఉభయ దారులుగా విభూలక్ష్మి గ్రూప్ సభ్యులు పాల్గొననున్నారు. ఆలయ పూజారి కె రఘు నాథ ఆచార్యులు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కమిటీ సభ్యులు డాక్టర్ డివి కృష్ణారెడ్డి, గోళ్ళవరలక్ష్మి , కందుల వేణుగోపాల్ రెడ్డి ,వి వెంకట్ రెడ్డి ,సిహెచ్ మల్లారెడ్డి ,ఎస్ యోగి రెడ్డి, వై సత్యనారాయణ రెడ్డి పర్యవేక్షించారు. ఉత్సవంలో అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు. మహిళా సభ్యులకు తాంబూలాలు,లక్కీ విజేతలకు బహుమతులు ఆలయ కమిటీ అధ్యక్షురాలు గోళ్ళవరలక్ష్మి అందించారు అనంతరం తీర్థ ప్రసాదాలతో ఉత్సవం ముగిసింది.